తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
5 నవంబర్2024
సంపుటి : 02
సంచిక : 140
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## జార్ఖండ్ లో హోరెత్తిన ప్రచారం

- ఆదివాసీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం
- లాక్కున్న భూములను తిరిగి ఇచ్చే బాధ్యత మాదే
- పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం
- జార్ఖండ్‌ను వ్యతిరేకించిన ఆర్జెడితో జెంఎంఎం పొత్తు
- ఇక రాష్ట్రంలో అధికారం తమదే అన్న మోడీ
- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని

**రాంచీ,**
ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రచారం హోరెత్తుతోంది. అధికార, విపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం

-మిగతా 2 లో



## పాత టెండర్లు రద్దు

- అమరావతి చుట్టూ రింగురోడ్లు
- జనవరిలోగా ప్రధాన భవనాలకు టెండర్లు
- రాజధాని పరిధిలో ఐదు రిజర్వాయర్లు
- సిఆర్‌డిఏ అథారిటీ సమావేశం అనంతరం మంత్రి నారాయణ

**తరంగాలు అమరావతి**
సిఆర్‌డిఎ పరిధిలోని పాత టెండర్లు అన్నింటిని రద్దు చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో సిఆర్‌డిఏ అథారిటీ 39వ సమావేశం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంలో 15 అంశాలను చర్చించారు. సమావేశ నిర్ణయాలను మీడియా ప్రతినిధులకు మంత్రి నారాయణ వివరించారు.

-మిగతా 2 లో



## మూడేళ్ల చిన్నారిని రేప్ చేస్తే.. కులం గురించి మాటలా

- ఇంతవరకు నిందితులను ఎందుకు పట్టుకోలేదు
- క్రిమినల్స్‌ను వెనకేసుకొచ్చేలా ఐపిఎస్‌ల తీరు
- ధైర్యం లేని వారు పోలీసులుగా ఉండతగదు
- పోలీసులు కఠినంగా లేకుంటే క్రిమినల్స్ రెచ్చిపోరా
- నేను హోంమంత్రినైతే పరిస్థితి మరోలా ఉంటుంది
- డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సంచనల వ్యాఖ్యలు

**తరంగాలు కాకినాడ**
రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి ఏమాత్రం బాగోలేదని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్రిమినల్స్‌కు కులం, మతం ఉండదని స్పష్టం చేశారు. లైంగికదాడికి తెగబడే వారికి కఠిన చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో శాంతి భద్రతలపై సీఎం చంద్రబాబు, నేను ప్రత్యేక దృష్టిసారించాం. అయినప్పటికీ కొందరు పోలీసులు

-మిగతా 2 లో



## 8న యాదాద్రిలో సీఎం రేవంత్ పూజలు

- అదేరోజు మూసీ పరివాహకంలో పాదయాత్ర

**హైదరాబాద్,**
ఈ నెల 8న తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి యాదాద్రి క్షేత్రంలో పూజలు చేయనున్నారు. అదే రోజు మూసీ పరివాహక ప్రాంతాల్లో పాదయాత్ర చేసే అవకాశం ఉంది. భువనగిరి నుంచి వలిగొండ వైపు పాదయాత్ర చేయనున్నారని సమాచారం. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల పైపులైన్లకు సీఎం

-మిగతా 2 లో

## నేడే అమెరికా అధ్యక్ష ఎన్నికలు



- ట్రంప్, కమలా హారిస్ మధ్య పోటాపోటీ
- గెలుపోటములపై స్వల్ప తేడా అంటున్న విశ్లేషకులు
- న్యూయార్క్ రాష్ట్రంలో బెంగాలీలోనూ బ్యాలెట్

**తరంగాలు న్యూయార్క్,**
ఇప్పుడు అందరి దృష్టి అమెరికా అధ్యక్ష ఎన్నికలపైనే ఉంది. నవంబర్ 5న అంటే మంగళవారమే ఓటింగ్ జరుగగనుంది. అధ్యక్ష ఎన్నికలు తుది దశకు చేరుకోగానే ఇప్పుడు అందరి దృష్టి స్వింగ్ స్టేట్స్ పైనే ఉన్నాయి. అమెరికా ఎన్నికల ఫలితాలను

-మిగతా 2 లో






## ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం

- లోతైన లోయలోపడ్డ బస్సు
- 36 మంది ప్రయాణికులు మృతి

**నైనిటాల్,**
ఉత్తరాఖండ్‌లోని అల్మోరా జిల్లాలో సోమవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదం యావత్ దేశాన్ని దిగ్భాంరతికి గురిచేసింది. ఓవర్‌లోడ్‌తో కూడిన బస్సు లోతైన లోయలో పడడంతో 36 మంది ప్రయాణికులు

-మిగతా 2 లో

## ఒక్కో జిల్లాకు ఒక్కో ఐఏఎస్



- ధాన్యం కొనుగోళ్లపై ముఖ్యమంత్రి రేవంత్ నిర్ణయం
- కొనుగోళ్లు సాఫీగా జరిగేలా చూడాలంటూ ఆదేశాలు

**తరంగాలుహైదరాబాద్**
రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా చూడాలంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అందుకనుగుణంగా చర్యలు చేపట్టాలం టూ ఉన్నతాధి కారులకు ఆయన సూచించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లపై సోమవారం ఆయన అధికారులతో సమీక్ష జరిపారు. కొనుగోళ్ల కు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు ఒక్కో ఉమ్మడి జిల్లాకు ఒక్కో ఐఏఎస్‌ను ప్రత్యేకాధికారిగా నియమించా రు. ఈ మేరకు ముఖ్య మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

-మిగతా 2 లో



## యాప్ ద్వారా ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక

- అర్హులైన పేదలందరికీ ఇళ్ల నిర్మాణం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

**తరంగాలుఖమ్మం,**
ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పార్టీలకు, కులాలకు అతీతంగా గ్రామ సభలు పెట్టి అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మించే

-మిగతా 2 లో



## 11 నుంచి ఎపి బడ్జెట్ సమావేశాలు

పూర్తిస్థాయి బడ్జెట్‌కు ప్రభుత్వం కసరత్తు

**అమరావతి,**
ఏపీ అసెంబ్లీ, మండలి సమావేశాలను ఈ నెల 11 నుంచి నిర్వహించనున్నారు. ఈ మేరకు సమావేశాల తేదీ ఖరారైంది. ఈ నెల 11న ఉదయం 10 గంటలకు సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు గవర్నర్ జస్టిస్

-మిగతా 2 లో

తరంగాలు
జాతీయ దిన పత్రిక
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# జార్ఖండ్‌లో హోరెత్తిన ప్రచారం

(మొదటి తరువాయి)

కొనసాగుతోంది. తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ చాయిబసలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొని విపక్షాలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. ఝార్ఖండ్‌లో కాంగ్రెస్, ఆర్జేడీ ఆదివాసీలపై అనాగరిక నేరాలకు పాల్పడ్డాయని ధ్వజమెత్తారు. ఆనాడు ఝార్ఖండ్ ఏర్పాటును ఆర్జేడీ వ్యతిరేకించిందన్న ప్రధాని.. ఇప్పుడు జేఎంఎం దాని ఒళ్లో కూర్చొందంటూ చురకలంటించారు. ఈ సారి రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలుచుకొని చరిత్ర లిఖిస్తామని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు.ఝార్ఖండ్‌లో భాజపా ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే చొరబాటుదారులను అడ్డుకొనేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. అక్రమంగా లాక్కున్న భూమిని తిరిగి ఆదివాసీ మహిళల పేర్లపై బదలాయించేలా చట్టాన్ని తీసుకొస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి ఓటు బ్యాంకుకు అప్పగించేందుకు చూస్తోందని, ఓటు బ్యాంకు కోసం ఝార్ఖండ్ జనాభా మార్చే విషయంలో జేఎంఎం-కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నాయని ప్రధాని ఆరోపించారు. పేదల కష్టాలను దగ్గర నుంచి చూశానన్న మోదీ.. అందుకే పదేళ్లలో పేదల కోసం పథకాలు అమలు చేస్తున్నామ న్నారు. ఈ పథకాల ఫలితంగానే పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు మాత్రం చాలా కాలంగా ఆదివాసీ సమాజాన్ని పేదరికంలోనే ఉంచాయని ఆక్షేపించారు. ఝార్ఖండ్‌లో పేదరిక నిర్మూలనకు భాజపా కట్టుబడి ఉందన్నారు. ఎన్డీయే కూటమి ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం రాష్ట్రంలోని ఛాయ్‌బస పట్టణంలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తనకు ఇది రెండవ ర్యాలీయే అయినప్పటికీ గెలుపుపై ఇప్పటికే నమ్మకం కుదిరిందని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారం కోసం తొలిసారి ఇక్కడి వచ్చాను. ఇది నాకు రెండవ ఎన్నికల ర్యాలీ. ఈ రెండు ర్యాలీలు చూసిన తర్వాత.. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా సగాని కంటే ఎక్కువ సీట్లను బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి గెలుచుకుంటుందని నేను నమ్మకంతో చెప్పగలను అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. గిరిజన సోదర, సోదరీమణుల ఆకాంక్షలకు అనుగుణంగా బీజేపీ ఏవిధంగా పనిచేస్తోందో మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇక కేంద్రంలో బీజేపీ తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు గిరిజన సమాజం కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని ప్రస్తావించారు. గిరిజన అక్కచెల్లెళు ,, అన్నదమ్ముళ్ల ఆత్మ గౌరవమే బీజేపీకి అత్యంత ముఖ్యమైనదని మోదీ అన్నారు. అందుకే తొలిసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు గిరిజనుల కోసం రాష్ట్రాన్ని ఇచ్చామని అన్నారు. ఢిల్లీ నుంచి పని చేసే అవకాశం అటల్ బిహారీ వాజ్‌పేయికి దక్కిందని, ఆయన హయాంలోనే గిరిజన రాష్ట్రాలు ఏర్పడ్డాయని మోదీ గుర్తుచేశారు. ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ వాజ్‌పేయి హయాంలోనే ఏర్పాటు అయ్యాయని మోదీ చెప్పారు. ఇక రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సమస్యల పరిష్కారంపై దృష్టిసారిస్తామని మోదీ హామీ ఇచ్చారు. ధరలు తగ్గించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇక చట్టవిరుద్ధంగా గిరిజన కూతుళ్ల నుంచి గుంజుకున్న భూములను వెనక్కి ఇప్పిస్తామని మోదీ హామీ ఇచ్చారు. జార్ఖండ్ రాష్ట్ర గుర్తింపును మసక బార్చుతున్నారని జేఎంఎం-కాంగ్రెస్-ఆర్జేడీ కూటమిపై మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. జార్ఖండ్ గుర్తింపు మార్చివేసే కుట్ర జరుగుతోందని మోదీ అన్నారు. రాష్ట్రంలో చొరబాటుదారులకు జేఎంఎం-కాంగ్రెస్- ఆర్జేడీ మద్దతిస్తున్నాయని అన్నారు. చొరబాటుదారులే వారి అతిపెద్ద ఓటు బ్యాంక్. జేఎంఎం, కాంగ్రెస్ పార్టీలు చొరబాటుదారుల కోసం ఫేక్ సర్టిఫికేట్లు తయారు చేస్తున్నాయి. గిరిజన ఆడబిడ్డలను చొరబాటుదారులు టార్గెట్‌గా చేసుకుంటున్నారు. ఆడ కూతుళ్ల నోటి కాడా కూడు, భూమి లాక్కుంటున్నారు. అంతేకాదు జేఎంఎం, కాంగ్రెస్ కూటమి స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలను మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్లను ప్రకటిస్తున్నాయి. ఈ విద్యా సంస్థల్లో దళితులు, గిరిజనులు, ఓబీసీల రిజర్వేషన్లకు ముగింపు పలుకుతున్నాయని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

# మూడేళ్ల చిన్నారిని రేప్ చేస్తే.. కులం గురించి మాటలా

(మొదటి తరువాయి)

అలసత్వం వీడటం లేదు. నిజాయితీగా పనిచేయాలని చెబితే మీనమేషాలు లెక్కిస్తున్నారు. మూడేళ్ల చిన్నారిని రేప్ చేసి చంపేస్తే కులం గురించి మాట్లాడుతున్నారు. కొందరు ఐపీఎస్ అధికారులు క్రిమినల్స్‌ను వెనకేసుకుని వచ్చేలా వ్యవహరిస్తున్నారు. నేను హోం శాఖను తీసుకుంటే పరిస్థితి మరోలా ఉంటుంది. ధైర్యం లేనివారు పోలీసులుగా ఉండటం ఎందుకు అని పవన్ కల్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. ఇటీవల జరుగుతున్న ఘటనలకు హోం మంత్రి అనిత బాధ్యత వహించాలని కోరారు. సంబంధిత మంత్రులు బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. చలనం లేకుండా ఉంటే క్రిమినల్స్ రెచ్చిపోతారని చెప్పుకొచ్చారు. పరిస్థితి ఇలానే ఉంటే తానే హోంమంత్రి బాధ్యతలు తీసుకోవాల్సి వస్తోందని స్పష్టం చేశారు. పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలులో అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...అత్యాచార నిందితుల్ని పోలీసుల వేగంగా అరెస్టు చేయక పోవడంపై జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పిఠాపురం పర్యటనలో ఉన్న ఆయన పోలీసుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. క్రిమినల్స్‌కు కులం, మతం ఉంబోవన్నారు. అత్యాచార నిందితుల్ని అరెస్టు చేయడానికి కులం ఎందుకు అడ్డం వస్తోందని ఆయన ప్రశ్నించారు. అత్యాచార ఘటనలకు హోంమంత్రి బాధ్యత తీసుకోవాలన్నారు. అదే తాను హోంమంత్రిగా బాధ్యతలు తీసుకుంటే పరిస్థితి వేరుగా ఉండేదన్నారు. జిల్లా అధికారులు, ఎస్పీలకు పవన్ కల్యాణ్ స్పష్టమైన సూచనలు చేశారు. తాము ఎవరినీ వెనకేసుకు రావడం లేదని మీరు కూడా వెనుకేసుకురావొద్దని స్పష్టం చేశారు. మాది ప్రతీకార ప్రభుత్వం కాదని .. అలాగని చేతకాని ప్రభుత్వం కాదన్నారు. అక్కడ ఫార్మా పరిశ్రమతో వ్యర్థాలు, పిల్లలపై లైంగికదాడుల గురించి ప్రస్తావించారు. ఫార్మా పరిశ్రమ వ్యర్థాలతో మత్స్య సంపదకు జరుగుతున్న నష్టంపై పరిశీలిస్తామని పవన్ కల్యాణ్ తెలిపారు. పిల్లలపై లైంగికదాడులు జరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు. 'ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ లాగా వ్యవహరిస్తే పరిస్థితి అదుపులోకి వస్తుంది. డీజీపీ ఇంటిలెజెన్స్ అధికారులు బయటకు వస్తే ప్రజలు మమ్మల్ని తిడుతున్నారు. క్రిమినల్స్‌ను అరెస్టు చేయడానికి మాత్రం ముందుకు రావడం లేదు. నాకు డిప్యూటీ సీఎం పదవి, ఎమ్మెల్యే పదవి ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే. వసతి గృహాల్లో ఉండే అమ్మాయిలను కొందరు అధికారులు ఇబ్బంది పెడుతున్నారనే విషయం నా దృష్టికి వచ్చింది. ఎంతమంది కూటమి ఎమ్మెల్యేలు అక్కడికి వెళ్లారు. ఇసుకలో ఎంత వస్తుందని కొందరు ఎమ్మెల్యేలు అడుగుతున్నారు తప్ప ఇలాంటి వాటిపై దృష్టిసారించడం లేదని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. 'ఇసుక బ్లాక్ మార్కెట్ జరుగుతుంటే ఎదురు తిరగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అందరికీ తినడం అలవాటైపోయింది. దాన్ని మార్చడానికి సీఎం చంద్రబాబు, నేను ప్రయత్నిస్తున్నాం. మీ సొంత అవసరాలకు ఇసుక కావాలంటే బండి లేదా ట్రాక్టర్ తీసుకువచ్చి ఉచితంగా తీసుకువెళ్లండి. పిఠాపురం ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తాం. అందుకోసం 39.76 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు ఉన్నాయని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. శాంతిభద్రతలు చాలా కీలకమైనవని పవన్ కల్యాణ్ అన్నారు. సమాజంలో చిచ్చు పెట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి భావ ప్రకటనా స్వేచ్ఛ అంటున్నారని విమర్శలు గుప్పించారు. పదే పదే మాతో చెప్పించుకోవద్దని పోలీసులకు హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పుడు జరుగుతున్న తప్పిదాలన్ని గత ప్రభుత్వ వాసరత్వాలేనన్నారు. పవన్ కల్యాణ్ ఇదే సమావేశంలో ఇసుకతో పాటు ఇతర విషయాల్లో జరుగుతున్న అంశాలు, వస్తున్న ఆరోపణలపైనా స్పందించారు. గత ప్రభుత్వంలో జరిగినట్లుగా ఇప్పుడు జరిగితే సహించే ప్రశ్నే లేదని ఆయన స్పష్టం చేశారు.

## ఒక్కో జిల్లాకు ఒక్కో ఐఏఎస్

(మొదటి తరువాయి)

ఆయా ప్రత్యేకాధికారు లు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను సైతం సమర్థవంతం గా అమలు చేయించాలని సీఎం ఆదేశించారు. కొనుగోళ్ల ప్రక్రియ పూర్త య్యేంతవరకూ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని వారికి సూచించారు. ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే అక్కడికక్కడే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ప్రత్యేకాధికారులుగా ఆదిలా బాద్‌కు కృష్ణ ఆదిత్య ,ఉమ్మడి కరీంనగర్‌కు ఆర్‌వీ కర్ణన్ , నిజామా బాద్‌కు డాక్టర్ ఏ.శరత్ ,మెదక్‌కు దాసరి హరిచందన, వరంగల్‌కు టి.వినయ కృష్ణారెడ్డి , ఖమ్మంకు కె.సురేంద్ర మోహన్ , నల్లగొండకు అనితా రామచంద్రన్ , మహబూబ్‌నగర్‌కు రవి , రంగారెడ్డికి డి.దివ్యలను నియమించారు.

## యాప్ ద్వారా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక

(మొదటి తరువాయి)

కార్యక్రమం చేపట్టామని అన్నారు.మరో రెండు రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల పక్రియ మొదలవుతుందని చెప్పారు. ఖమ్మం రూరల్ మండలం దానావాయిగూడెంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ... ఈయాప్ ద్వారా ఇళ్ల నిర్మాణం పరిశీలన జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కోసం రూరల్‌లో రూ.71 వేలు , అర్బన్‌లో లక్షా యాభై వేలు రూపాయలు ఇస్తుందని తెలిపారు. మిగిలిన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం భరించి పేదవారి చిరకాల స్వప్నం నెరవేరుస్తుందని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో పింక్ కలర్ చొక్కా వేసుకున్న వారికే స్కీంలు ఇచ్చారని.. వారు ఇంకా అదే భ్రమలో ఉన్నారని విమర్శించారు. గ్రామ సభలు పెట్టి మంత్రుల ద్వారా ఇళ్లను అప్రూవ్ చేస్తామని అన్నారు. ఈ ప్రభుత్వానికి పేదవారికి అండగా ఉండాలనే ఆలోచన ఉందని స్పష్టం చేశారు. అర్హులైన వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఇళ్లు ఇస్తామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో లక్షా యాభై వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టామని బీఆర్ఎస్ నేతలు చెప్పారని అన్నారు. కేవలం 91 వేల ఇళ్లు మాత్రమే కట్టి అందులో మౌలిక వసతులు కల్పించలేదని ధ్వజమెత్తారు.

## నేడే అమెరికా అధ్యక్ష ఎన్నికలు

(మొదటి తరువాయి)

మూడు రకాల రాష్ట్రాలు నిర్ణయిస్తాయి. వీటిని రెడ్, బ్లూ, స్వింగ్ స్టేట్స్ అంటారు. 1980 నుంచి రిపబ్లికన్స్ విజయం సాధిస్తున్న వాటిని రెడ్ స్టేట్స్ అంటారు. అలాగే 1992 నుంచి డెమోక్రాట్లకు అనుకూలంగా ఉన్న రాష్ట్రాలను బ్లూ స్టేట్స్ అంటారు. ఇక స్వింగ్ స్టేట్స్ లో రెండు పార్టీల మధ్య గెలుపోటములు దోబూచులాడుతాయని భావిస్తారు. ఈసారి ఎవరు గెలిచినా స్వల్ప మెజారిటీతోనే గెలువనున్నారు. ఎందుకంటే పోటీ చాలా తీవ్రంగా ఉన్నది. రాయిటర్స్, ఐపిఎస్ఓఎస్ పోల్ గత వారం అక్టోబర్ 29న ప్రచురించిన దాని ప్రకారం కమలా హారిస్ కే ఆధిక్యత ఉంది. సింగిల్ పర్సంటేజ్ ఆధిక్యతతో డెమోక్రట్లు ఉన్నారు. డెమోక్రాట్లు 44 శాతం, రిపబ్లికన్లు 43 శాతం మేరకు ఓట్లు పొందనున్నారని అంచనా. ఓ సర్వే ప్రకారం స్వింగ్ స్టేట్స్ అరిజోనా, జార్జియా, మిచిగాన్, నెవడా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్ లలో రిపబ్లికన్ నామినికే మొగ్గు ఉంది. అమెరికాలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త నేట్ సిల్వర్ తాజాగా తన అంచనాలను వెల్లడించారు. ట్రంప్-హారిస్‌ల మధ్య హోరాహోరీ పోరు తప్పదన్నారు. అయితే కొంచెం మొగ్గు మాత్రం రిపబ్లికన్ల వైపే ఉందని చెప్పారు. ఈమేరకు న్యూయార్క్ పోస్టు కథనం ప్రచురించింది. సిల్వర్ మోడల్ అంచనాల ప్రకారం ట్రంప్‌నకు ఎలక్టోరల్ కాలేజ్‌లో 51.5 శాతం ఓట్లు లభించే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. హారిస్ వైపు 48.1శాతం మంది మొగ్గు చూపుతున్నారన్నారు. ఈసందర్భంగా నేట్ సిల్వర్ మాట్లాడుతూ.. న్యూయార్క్ టైమ్స్ స్వింగ్ స్టేట్స్ పోల్స్ హారిస్‌కు సానుకూలంగా ఉన్నా.. అద్భుతంగా మాత్రం లేవు. అలానే మార్నింగ్ కన్‌స్టలెంట్‌వి ట్రంప్‌నకు మంచిగానే ఉన్నా.. అమోఘంగా లేవు. ఇది పూర్తిగా హోరాహోరీ పోరే అని విశ్లేషించారు. రిపబ్లికన్లకు పట్టున్న అయోవాలో ట్రంప్ వెనుకంజలో ఉన్నారంటూ సె÷-జలెర్ సర్వే శనివారం ప్రకటించడాన్ని నేట్ సిల్వర్ ప్రస్తావించారు. ఆ ఒక్క రాష్ట్రంతో అధ్యక్ష పదవి వచ్చే అవకాశం లేదన్నారు. ఆదివారం ఉదయం వరకు సిల్వర్ తాను చేపట్టిన నేషనల్ పోలింగ్ యావరేజ్‌ను విడుదల చేశారు. దీనిలో దేశవ్యాప్తంగా చూసుకొంటే హారిస్‌కు 48.5శాతం ఓట్లు రాగా.. ట్రంప్‌నకు 47.6శాతం ఓట్లు లభించాయి. కానీ, స్వింగ్‌స్టేట్స్ అయిన నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, నెవడా, జార్జియా, అరిజోనాల్లో ట్రంప్ స్వల్ప ఆధిక్యంలో ఉన్నట్లు పేర్కొన్నారు.

## 8న యాదాద్రిలో సీఎం రేవంత్ పూజలు

(మొదటి తరువాయి)

శంకుస్థాపన చేయనున్నారు. మూసీ కోసం పాదయాత్రచేస్తానన్న సిఎం రేవంత్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల పైపులైన్లకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని రైతులు, ప్రజలను కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకోనున్నారు. సీఎం పర్యటన క్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హెలిప్యాడ్, ఆలయ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నిర్దేశించారు. అటు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ నేతలు సమావేశమయ్యారు. ఆయనతో ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు చర్చించారు.

## ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం

(మొదటి తరువాయి)

మరణించారు.మరో 19 మంది గాయపడ్డారు. ఈ ప్రమాద ఘటనపై ప్రధాని మోడీ, కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సహా పలువురు నేతలు సంతాపం తెలిపారు. మరోవైపు.. ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఢిల్లీలో తన కార్యక్రమాన్ని రద్దు చేసుకుని సంఘటనా స్థలానికి బయలుదేరారు. బాధితులకు ఆర్థిక సాయం ప్రకటించడంతో పాటు మెజిస్ట్రేట్ విచారణకు కూడా ఆదేశించారు. ఈ ప్రమాద ఘటనపై పౌరీ, రాంనగర్‌లోని ఏఆర్‌టీఓలను వెంటనే సస్పెండ్ చేశారు. గర్వాల్ ప్రాంతంలోని నౌరీ నుంచి కుమావోన్‌లోని రామ్‌నగర్‌కు బస్సు వెళుతున్నట్లు సమాచారం. ర్వాల్ మోటార్ ఓనర్స్ అసోసియేషన్ నిర్వహిస్తున్న బస్సు ఉదయం 8 గంటల ప్రాంతంలో ప్రమాదానికి గురైంది. రామ్‌నగర్‌కు కేవలం 35 కిలోమీటర్ల దగ్గర్లో అల్మోరాలోని మార్చులా ప్రాంతంలో 650 అడుగుల లోతైన లోయలో పడిపోయింది. ఈ ఘటన ఎందుకు, ఎలా జరిగింది అనేది విచారణలో తేలాల్సి ఉంది. ప్రాథమిక కారణం ఓవర్‌లోడింగ్ అని అంటున్నారు. బస్సులో 43 మంది ప్రయాణీకులకు సీట్లు ఉండగా.. అందులో 55 మంది ఉన్నారు. ఇరుకైన మలుపు దగ్గర డ్రైవర్ బస్సును అదుపు చేయలేక కాలువలో పడిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. ఘటనాస్థలంలోని దృశ్యాలు చూస్తే ప్రమాద తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే పోలీసులు, ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించినట్లు జిల్లా మేజిస్ట్రేట్ అలోక్ కుమార్ పాండే తెలిపారు. ఘటనా స్థలంలో కొంతమంది చనిపోగా.. మరికొంత మందిని ఆసుపత్రికి రలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు.

## పాత టెండర్లు రద్దు



(మొదటి తరువాయి)

సిఆర్‌డిఎ అథారిటీ తీసుకున్న నిర్ణయం మేరకు పాత టెండర్లన్నింటిని రద్దు చేస్తామని మంత్రి చెప్పారు. హైకోర్టు, అసెంబ్లీ భవనాలు తప్ప మిగిలిన పనులకు డిసెంబరు 31లోపు టెండర్లు పిలుస్తామని తెలిపారు. హైకోర్టు, అసెంబ్లీ భవనాలకు జనవరి 2025లోపు టెండర్లు పిలుస్తామని తెలిపారు. రానున్న ఐదేళ్లలో ప్రపంచంలోనే ఐదు ఉత్తమ నగరాల్లో అమరావతి ఒకటిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. అమరావతికి రూ.15 వేల కోట్లు ఇచ్చేందుకు ప్రపంచబ్యాంకు ఆమోదం తెలిపిందని, అయితే వరద నివారణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని బ్యాంకు ప్రతినిధులు కోరారని వివరించారు. 217 చదరపు కిలోమీటర్ల పరిధిలోని అమరావతిలో కొండవీటి, పాలవాగు గ్రావిటీ రిజ ర్వాయర్లు, నీరుకొండ, కృష్ణాయపాలెం,శాఖమూరు, ఉండవల్లి ప్రాంతాల్లో స్టోరేజీ రిజర్వాయర్లను నెదర్లాండ్స్ డిజైన్ల ప్రకారం నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. అమరావతి చుట్టూ బైపాస్ రహదారుల నిర్మాణం జరిగినా ఔటర్, ఇన్నర్ రింగురోడ్లనూ నిర్మిస్తామని మంత్రి తెలిపారు. అమరావతి అభివృద్ధి కోసం 2014-19 మధ్యకాలంలో రూ.41 వేల కోట్ల విలువైన టెండర్లను పిలిచామని, వాటిల్లో రూ.35 వేల కోట్ల విలువైన పనులు ప్రారంభించామని తెలిపారు. వీటిలో హైకోర్టు, అసెంబ్లీ భవనాలతోపాటు రహదారులు, హైకోర్టు జడ్జిలు, మంత్రులు, అధికారుల వసతి గృహాల నిర్మాణాలకు సంబంధించిన పనులు చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వం మూడు రాజధానులు అంటూ అమరావతిలో పనులన్నింటిని నిలిపివేసిందని చెప్పారు. కాంట్రాక్టు ఏజెన్సీలకు బిల్లులు చెల్లించకుండా పెద్దఎత్తున బకాయిలు పెట్టిందని తెలిపారు. దీనిపై నిర్ణయం తీసుకునేందుకు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏర్పాటు చేసిన చీఫ్ ఇంజినీర్ల కమిటీ నివేదిక ఇచ్చిందని, ఆ నివేదికను పరిశీలించిన అనంతరం తుది నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి వివరించారు..

## 11 నుంచి ఎపి బడ్జెట్ సమావేశాలు

(మొదటి తరువాయి)

అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఇప్పటివరకూ ఉన్న ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఈ నెలాఖరుతో ముగియనుంది. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలన్న దానిపై బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు..

# ప్రతి పౌరుడూ చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

### -భారత ఆహార సంస్థ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు



**తరంగాలు /నల్గొండ ఆర్సీ :** ప్రతి పౌరుడూ చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని , నిజాయితీగా ఉండడం ద్వారా జాతి నిర్మాణంలో భాగస్వాములు కావచ్చని భారత ఆహార సంస్థ నల్గొండ జిల్లా ఏజీఎం (క్యూసి)డా. రాఘవేంద్ర సింగ్ అన్నారు. సోమవారం స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పరిపాలనలో పారదర్శకత,జవాబుదారీ తనం పెంపొందించే లక్ష్యంతో, భారత ప్రభుత్వం భారత ఆహార సంస్థ వివిధ వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారుకార్యక్రమంలో పాల్గొన్న వారితో, సమగ్రత ప్రతిజ్ఞ చేయించిన అనంతరం, దేశ పురోగతి లో భారత ఆహార సంస్థ కృషిని వివరించారు. ప్రధాన మంత్రి గరిబ్ కల్యాణ్ అన్న యోజన, బలవర్ధక బియ్యం పంపిణీ ద్వారా అసమానతలు లేని, ఆరోగ్య భారత నిర్మాణ సాధన లో భారత ఆహార సంస్థ పాత్ర అమూల్యమైనదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ అధికారులు ప్రసాద్, రఘుపతి, శంకర్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస రాజు, సిబ్బంది డా.సునీత, సమత, సమన్వయ కర్తలు సతీష్ రెడ్డి , అశ్విని సునంద,ఇతర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పబ్బతి వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించిన సమ్మి గౌడ్



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం :** కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పబ్బతి వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మృతుని భార్య సుగుణమ్మ, కుమారులు సుధాకర్, ప్రభాకర్,కర్ణాకర్ లను పరామర్శించి వెంకటయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట గాజుల రవి, పబ్బతి ప్రశాంత్ గౌడ్, చాగంటి రాము,పబ్బతి సారంగం,చాగంటి శ్రీనివాస్,తండ సంపత్, కంచ కటయ్య,పబ్బతి రవీందర్,పబ్బతి సత్యనారాయణ, ముదురుకోల సందీప్, పలుస రాకేష్,గుడాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన





### -వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు...



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామంలో ఏపేస్ బాపిస్ట్ వారి ఆధ్వర్యంలో ప్రగతి సేవా సమితి వారి సహకారంతో ఏర్పాటుచేసిన నూతన వాటర్ ప్లాంట్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అదితిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తుల కోరిక మేరకు ఈ వాటర్ ప్లాంట్ కు నా సొంత నిధులతో బోర్ వేపిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా మీకు ఏ సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని తెలిపారు. ప్రభుత్వం తరపున వచ్చే పథకాలను పేదల ప్రజలకు అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బాపిస్ట్ చర్చ్ కి భవన నిర్మాణం కోసం ప్రభుత్వం దృష్టి కి తీసుకువెళ్లి మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల గ్రామంలో మరణించిన బర్ల లచ్చమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు సురేష్,మాజీ జడ్పిటిసి కమ్మగోని ప్రభాకర్ గౌడ్,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,సీనియర్ నాయకులు అక్బర్,మరుపట్ల సాయి కుమార్, మల్లేపాక సమ్మయ్య, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులగణన డేడికేషన్ కమిటీ ఏర్పాటు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం..

### -లింగంగౌడ్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపై బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్తులో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా హైకోర్టు ఆదేశాల ప్రకారం బీసీ డెడికేషన్ కమిటీ ఏర్పాటు చేయడం నిజంగా బీసీల పట్ల చిత్తశుద్ధిని మరొకసారి కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించుకుందని అన్నారు. నవంబర్ 6 నుంచి జరిగే సమగ్ర కుల గణన సర్వేలో బీసీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జాజుల బీసీ సమాజానికి పిలుపునిచ్చారు

# కామ్రేడ్ నల్ల నరసింహులు విగ్రహావిష్కరణకు తరలిరండి



**రఘునాథపల్లి/ తరంగాలు** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అమరుడు నల్ల నర్సింహులు విగ్రహాన్ని జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో మంగళవారం ఆవిష్కరణకు పద్మశాలి చేనేత కార్మికులు తరలిరావాలని జనగామ జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి నేత పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పద్మశాలి కుటుంబంలో పుట్టి ఉమ్మడి రాష్ట్రంలో అనేక భూ పోరాటాలు చేసి పేదల పక్షాన నిలిచిన నల్ల నర్సింహులు ఆశయ సాధన కోసం ప్రతి పద్మశాలి చేనేత కార్మికులు కృషి చేయాలని ఆయన విగ్రహానికి నివాళు లర్పిస్తూ అనంతరం బహిరంగ సభ ఉంటుందని ఆయన తెలిపారు.

# జడ్పిహెచ్ఎస్ కేసముద్రం విలేజ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా చీకటి వెంకట్రాం నర్సయ్య.



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం విలేజ్ ప్రధానోపాధ్యాయులుగా చీకటి వెంకట్రాం నర్సయ్య బాధ్యతలు స్వీకరించారు. ఇట్టి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా పనిచేస్తున్న శ్రీ కొత్త జగన్మోహన్ రెడ్డి గారు అక్టోబర్ 31న పదవీ విరమణ పొందినారు. అట్టి స్తానములో జిల్లా విద్యాశాఖ అధికారి, మహబూబాబాద్ గారు చీకటి వెంకట్రాం నర్సయ్య గారిని ప్రధానోపాధ్యాయులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినారు.

# చల్ల వెంకటేశ్వర్లును సన్మానించిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



**తరంగాలు/పర్వతగిరి:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పర్వతగిరి మండల అధ్యక్షులు చల్ల వెంకటేశ్వర్లును వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు,పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్,మండల ఎస్టీ సెల్ నాయకులు బానోతు భాస్కర్, సోమవారం ఎంపీటీసీ లచ్చు నాయక్,పర్వతగిరి టౌన్ అధ్యక్షులు కోసం రామచందర్, మహిళా విభాగం అధ్యక్షురాలు మాస అని సువర్ణ జమాల్ పురం గ్రామ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్ రావూరు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆబర్ల రవి,సోమవారం మాజీ ఎంపీటీసీ మహమ్మద్ అలీ,తదితరులు పాల్గొన్నారు.

# నేతకాని సంఘాలు అన్ని కలిసి కట్టుగాఉద్యమించాలి



**పినపాక /తరంగాలు** నేతకాని సంఘాల ఆత్మీయ సమ్మేళనం మంచిర్యాల జిల్లాలో నేతకాని భవన్ లో కోట రాజలింగు ,దుర్గం శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేతకాని సినియర్ నాయకులు కోటరాజలింగు మాట్లాడుతూ ప్రస్తుతం నేతకాని అన్ని సంఘాలు ఒక్కటై నేతకాని హక్కుల కోసం పోరాడాలి ,ఎస్సీ వర్గీకరణ పై మన కున్న సమస్యలు సాధించుకోవాలి , ప్రస్తుతం కుల గణన జరుగుతున్న క్రమంలో మన నేతకాని సమస్యలు ఎలా పరిష్కారం చేసుకోవాలి ,నేతకాని ఏజెన్సీ సమస్యలు పై అన్ని సమస్యల పై చర్చించి పరిష్కరించాలి అని తెలిపారు. ఇవన్ని సమస్యల పరిష్కారం కోసం నేతకాని అన్ని సంఘాలతో "జేఏసీ "ఏర్పాటు చేసి ఉద్యమించాలి అని ఏకాభిప్రాయానికి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేతకాని మహార్ సంక్షేమ సంఘం రాష్ట అధ్యక్షులు దుర్గం రాజేష్ మాట్లాడుతూ నేతకాని సంఘాలు అన్ని కలిసి కట్టుగా పని చేస్తే మన హక్కులు సాధించుకోవచ్చు అని ,నేతకాని ప్రజలకు మార్కెట్ కమిటీ మొదలైనటువంటి పదవులు కావాలి అని గత 70 సంవత్సరాల నుండి నేతకాని ప్రజలకు పదవులు ఇవ్వక పోవడం,చాలా బాధాకరం అని అన్నారు. అదేవిధంగా తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం రాష్ట అధ్యక్షులు దుర్గం మారుతి మాట్లాడుతూ మనం ప్రశ్నించడం లేదు కాబట్టే వెనకబడి ఉన్నాం అని హైదరాబాద్ లో ఒక్క లక్ష మందితో సభ ఏర్పాటు చేసి మన జాతి ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవాలని మన హక్కులను పోరాడి సాధించు కోవాలని అన్నారు దుర్గం గోపాల్ మాట్లాడుతూ నేతకానీలను వివిధ పేర్లతో పిలుస్తున్నారు కాబట్టి కుల గణన చేసే ముందు మా నేతకాని అనుబంధం ఉన్న కులాలను కలిపి గణన చెయ్యాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గం నర్సయ్య ,దుర్గం స్వామి,గొల్ల రాజమల్లు,దుర్గం సిద్ధార్థ,బండారి శ్రీనివాస్,కమేర శ్రీనివాస్,అనపర్తి యువరాజ్, జాడి ఈశ్వర్, జాడి శ్రీనివాసరావు,జాడి వినేశ్, దుర్గం మోహన్ ,దుర్గం రవీందర్,దుర్గం పోషన్న ,దుర్గం రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎంసిపిఐ లో చేరిన కమ్యూనిస్టు నాయకులు





**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన కమ్యూనిస్టు పార్టీ నాయకుడు బండారి వెంకన్న సోమవారం ఎంసిపిఐలో చేరారు. ఈ సందర్భంగా ఎంసిపిఐ కేసముద్రం మండల కన్వీనర్ మర్రిపెల్లి మొగిలి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ఇనుగుర్తి మండలం కోమటిపల్లి లో ధారావత్ వీరు కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇనుగుర్తి మండలంలో పార్టీని బలోపేతం చేసేందుకు బండారి వెంకన్న, ధరావత్ వీరు కృషి చేయాలని సూచించారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేస్తున్న ఎంసిపిఐ ఆశయాలకు ఆకర్షితులై తాము పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

# మహాదేవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**-ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్ద ఉపేందర్ గుప్త రేణుక దంపతులు...**



**రఘునాథపల్లి/ తరంగాలు**
పరమ శివుడికి అత్యంత ప్రీత్రి పాత్రమైన కార్తీక మాసం మొదటి సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు వేదమంత్రాలతో ప్రత్యేక రుద్రాభిషేకలు నిర్వహించారు మహిళా భక్తులు తెల్లవారుజామున నుంచే పుణ్య స్నానాలు ఆదరించి ఆలయానికి వెళ్లి వచ్చారు ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించారు కార్తిక దీపాలతో ఆలయాలు నూతన శోభను సంచరించుకున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కూరేళ్ల ఉపేందర్ రేణుక దంపతులు మాట్లాడుతూ కార్తీక మాసం నెల రోజులు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్,సీనియర్ జర్నలిస్ట్ చింతకింది కృష్ణమూర్తి నేత ఆలయ పూజారి పిండిపూలు శ్రీనివాస్ శర్మ స్థానిక వ్యాపారవేత్తలు గందె రవి దంపతులు, బిల్దే శ్రీనివాస్ గుప్తా,సోమేశ్వర్ గుప్తా, లింగయ్య గుప్తా, బచ్చు చిరంజీవి దంపతులు, ఇమ్మడిశెట్టి హరికృష్ణ, మహిళలు భక్తులు ఆకుల జ్యోతి, కొన్నె రమ, గందె మంజుల, తదితరులు పాల్గొన్నారు...

# ఉద్యమకారుల లక్ష్యం ఆత్మగౌరవం సంక్షేమం



**తరంగాలు ప్రతినిధి భువనగిరి నియోజకవర్గం**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారుల లక్ష్యం ఆత్మగౌరవం సంక్షేమము,అని మలిదశ,ఉద్యమకారులు సోమవారం వలిగొండ మండల కేంద్రంలో మాట్లాడుతూ అన్నారు. ఉద్యమకారులకు కనీసం గుర్తింపు లేకుండా పోయిందని ని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా సంఘాలకు అతీతంగా ఏపార్టీలో ఉన్న అందరి లక్ష్యం ఉద్యమకారుల ఐక్యతని వారన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి వారికి న్యాయం చేయాలని వారి డిమాండ్ చేశారు, ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించాలి.ఈ కార్యక్రమంలో సంగిశెట్టి క్రిస్టఫర్,పిట్టల విజయలక్ష్మి కొత్త రామచందర్ గంగదారి సత్తయ్య పబ్బు,లక్ష్మయ్య. బైరు సైదులు,మంచి లింగయ్య జోగు యాదయ్య,నల్లబోలు వెంకటేశం,మొగిలి పాక నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మోటాకొండుర్ మండలాల్లో సోమవారం రోజు పిఎసిఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ మార్కెట్ కమిటీ చైర్మన్లు ప్రారంభించారు.వారు మాట్లాడుతూ ప్రైవేటు వ్యక్తులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలులో వడ్లను అమ్మి ప్రభుత్వం నిర్ణయించిన ధరను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైఎస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, పిఎసిఎస్ సిఈఓ యాస కిరణ్ రెడ్డి, మార్కెట్, పిఎసిఎస్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# కలెక్టర్ తీరును నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసన తెలిపిన జర్నలిస్టులు.


**-239జీవో,కోర్టు తీర్పును పట్టించుకోని జిల్లా కలెక్టర్.**



**తరంగాలు న్యూస్ మహబూబాబాద్...**
మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ గా విధులలో చేరిన నాటి నుండి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయమని ఎప్పుడు అడిగిన ఇంకో 15 రోజులలో పరిశీలిస్తా, చూస్తా, చేస్తా అని తెలుపుతున్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.15 రోజులు 15 రోజులు అంటూ 15 నెలలు గడుస్తున్న ఇంకా 15 రోజుల్లో పరిశీలిస్తా అంటున్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.సంబంధిత శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి లేఖ అందిన పట్టించుకోని జిల్లా కలెక్టర్. గవర్నర్, ముఖ్యమంత్రి, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి మరియు కమిషనర్,ప్రజా దర్బార్ నుండి మరియు కోర్టును ఆశ్రయించిన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు మంజూరు చేయాలని ఆదేశాలున్న పట్టించుకోని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.వివరాల్లోకి వెళ్తే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వివిధ మీడియా సంస్థలలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వ గుర్తింపు కార్డు గా ప్రభుత్వం అందించే అక్రిడేషన్ కార్డు కోసం ప్రభుత్వం 2022 - 24 సంవత్సర కాలానికి నోటిఫికేషన్ జారీ చేసింది.కానీ అందుకు భిన్నంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు 239 జీవో ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒకసారి లేదా అత్యవసరమైన సమావేశం కూడా నిర్వహించ వచ్చనని జీవోలు ఉంటుంది.కానీ జీవో ని అమలు చేయకుండా కేవలం రెండున్నర సంవత్సరాల కాలవ్యవధిలో రెండు మీటింగ్ లు నిర్వహించి అసలు మీడియాకు సంబంధం లేని వ్యక్తులకు అక్రిడేషన్ కార్డులు కేటాయించడంతో కొంతమంది జర్నలిస్టులు గత కలెక్టర్ కు ఫిర్యాదు చేసినారు.కానీ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి తన ఆమ్యామ్యాలతో అనర్హులకు కేటాయించిన విషయం బయట పడుతుందని మీటింగ్ నిర్వహించకుండా దాటవేత ధోరణితో కొంతకాలం కాలం వెళ్ళధీయగా గతంలోనే సమాచార పౌర సంబంధాల కమిషనర్ కార్యాలయంలో కొంతమంది జర్నలిస్టులు ఫిర్యాదు చేయగా అతనిపై విచారణ చేసి కొంతమేర అవకతవకలు జరిగాయని అధికారిని వేరే జిల్లాకు బదిలీ చేయడం జరిగింది.అనంతరం నూతనంగా వచ్చిన అధికారి సమావేశం నిర్వహిద్దామని ఒక తేదీ ప్రకటించే లోపే జిల్లా కలెక్టర్ కూడా బదిలీ అయ్యారు.అనంతరం నూతన జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిగా రాజేంద్ర ప్రసాద్ బాధ్యతలు స్వీకరించి మీటింగ్ నిర్వహించి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేద్దామనుకుంటే,కమిటీ సభ్యులు రావడంలేదని తెలుసుకొని ఏదో ఒకటి చేద్దాం అనుకునే లోపే ఎన్నికలు కోడ్ రావడంతో మరల గత జర్నలిస్టులలాగా కోర్టు పోతే నా పరిస్థితి ఇబ్బంది పాలు అవుతుందని,నాకు గత అధికారిలాగ, రెండు లక్షల రూపాయలు ఖర్చుతుందని సెలవు పెట్టుకొని వెళ్లిపోయారు.అనంతరం మరలా మహిళా అధికారిని గా ఎన్నికల వరకు విధులు నిర్వహించిన అనంతరనికి కూడా అక్రిడేషన్ కార్డులు మంజూరు కాకపోవడంతో కొంతమంది జర్నలిస్టులు విస్క్ చెంది కోర్టును ఆశ్రయించారు. అనంతరం ఆ అధికారి కోర్టుకు హాజరై నేను అర్హులను పరిశీలించి ఇస్తానని కోర్టుకు తెలిపి ఆ అధికారి వెళ్లి పోవడంతో మరల గతంలో సమాచార పౌర సంబంధాల చేత అధికారి రాజేంద్రప్రసాద్ తిరిగి విధుల్లో జాయిన్ కావడంతో జర్నలిస్టులు మాత్రం తమ పట్టు విడవకుండా జిల్లా కలెక్టర్ కు మరియు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారికి మా యొక్క వృత్తి సర్వీస్ ను, ప్రభుత్వ పథకాలను నష్ట పోతున్నామని మాకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని కోర్టు ఆర్డర్ కాపీలను జత చేస్తూ జిల్లా కలెక్టర్,మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి,డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామ చంద్రు నాయక్ కు,మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్ కు,తెలంగాణ రాష్ట్ర గవర్నర్ భీష్మ దేవ్ కి,ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి,ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి,ప్రజా దర్బార్ ప్రజా పాలన ఇన్చార్జి చెన్నారెడ్డి కి,సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ కి పలుమార్లు అక్రిడేషన్ కార్డులు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మంజూరు చేయడం లేదంటూ ఫిర్యాదు చేయడంతో మరల వెంటనే మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు మా ముందే స్వయంగా తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జగన్ ఫోన్ చేసి కోర్టును ఆశ్రయించిన జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయమని తెలిపినప్పటికీ,ఈరోజు వరకు కూడా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో విస్కు చెందిన జర్నలిస్టులు మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ ఎదురుగా,నల్ల బ్యాడ్జీ లు ధరించి,ప్లకర్డతో శాంతియుతంగా నిరసన తెలిపిన కోర్టును ఆశ్రయించిన జర్నలిస్టులు.ఈ కార్యక్రమంలో బాల్నే సుమన్,కానుగంటి వీరన్న,గట్టు కిరణ్,తొకల రామ చంద్రు,పి.మహేష్,ఇరుకుళ్ళ శివ రామకృష్ణ,జంగిలి మధు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో గాడి తప్పిన విద్యా వ్యవస్థ

**-ఆత్మకూరు(ఎం)మండల బిఆర్ఎస్ కార్యదర్శి కూరెళ్ళ మణికుమార్**



**తరంగాలు ఆలేరు ఆర్సీ :**
తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నప్పటి నుండి గందరగోళంలో గాడి తప్పిన విద్యా వ్యవస్థ ఇప్పటికే ఈ విద్యా సంవత్సరంలో ఆలస్యంగా జరిగిన విద్యార్థుల అడ్మిషన్ ప్రక్రియ ఇది ఇలా ఉండగా ఈ ఏడాది విద్యార్థులకు అందనున్న పాఠ్య పుస్తకాలు,స్కూల్ యూనిఫాంలు ఇంకా విద్యార్థులకు అందించని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇది ఇలా ఉండగా టీచర్ల బదిలీలు, పదోన్నతులు ఇవి ముగియగానే దసరా,దీపావళి సెలవులు ఇప్పుడైనా పాఠశాలలు సాగుతాయి అనుకుంటే కులగణన సర్వే అనే అంశంతో దాదాపుగా ఈ మూర?పు ప్రభుత్వం మూడు వారాల పాటు ఒక్క పూట బడులు నిర్వహిస్తాం అనేది చాలా బాధాకరం,కుల గణనను స్వాగతిస్తున్నాం కానీ విద్యార్థులను చదువుకు దూరం చేయడం మంచి నిర్ణయం కాదు .అయ్యా రేవంత్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అంటే ఎందుకు మికంత చులకనా, మీరు తీసుకున్న నిర్ణయం పేద విద్యార్థులను చదువుకు దూరం చేయడం కాదా? ఉపాధ్యాయులు ఉన్నది చదువు చెప్పడానిక లేదా ఇతర పనులు చేయడానికి నిజంగా ప్రభుత్వ పాఠశాలలో చదివి పేద విద్యార్థులపై మీకు చిత్తశుద్ధి ఉంటే నిర్ణయాన్ని వెంటనే పునసమిక్షించుకోవాలని బిఆర్ఎస్వీ మండల కార్యదర్శి కూరెళ్ళ మణికుమార్ కోరుతున్నారు .

# సదర్ పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**


యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం ప్యారారం గ్రామంలో యాదవ కుల సోదరులు నిర్వహించిన సదర్ పండుగ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ప్యారారం గ్రామ యువకులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ఘనస్వాగతం పలికారు. అనంతరం సదర్ పండుగ శుభాకాంక్షలు తెలిపి దున్నపోతుతో సయ్యాటలాడారు. సదర్ పండుగ యాదవుల గొప్పతనాన్ని వివరించారు.

# సైబర్ నేరాలు , డ్రగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**


యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో గ్రామ ప్రజలతో పోలీసులు మాట్లాడుతూ సైబర్ నేరాలపై మరియు డ్రగ్స్ పైనా అవగాహన కల్పించారు . అపరిచిత వ్యక్తులు గ్రామంలో తిరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు . యువత గ్రామ అభివృద్ధి కోసం పాటు పడాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు . సైబర్ నేరాగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే మీ యొక్క వివరాలు చెప్పొద్దూ అని సూచనలు చేశారు . పోలీస్ సిబ్బందికి గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ సహకరించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యాకుబ్ , లక్ష్మణ్ , హుస్సేన్ , వెంకన్న , గ్రామ ప్రజలు , యువత , తదితరులు పాల్గొన్నారు .

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**-ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరుకున్న ఎమ్మెల్యే రైతులతో స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.**



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:** మండలంలోని కూనూరు గ్రామంలోని పీఏసీఎస్ చెర్మన్ కరుణాకర్ రావు ఆధ్వర్యంలో, అలాగే తీగారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. కష్టపడి పంట పండించే రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రేడ్ వన్ వడ్లకు 2320, సాధారణ వడ్లకు 2300, సన్న వడ్లకు 500 బోనస్ గా చెల్లించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 23 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని స్పష్టం చేశారు. రెండు లక్షల రూపాయల పైన పంట రుణాలు తీసుకున్న రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. అందుకు సంబంధించి మార్గదర్శకాలు విడుదల కానున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ బ్యాంకుల్లో అప్పులు తీసుకొచ్చి రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తూ వారికి అండగా ఉంటుందని అన్నారు. డిసెంబర్ నెలలో మొత్తం 42 లక్షల మంది రైతులకు 31 వేల కోట్ల రూపాయల పంట రుణాలు మాఫీ చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వందని స్పష్టం చేశారు. పసలేని, పనిచేయని కొన్ని రాజకీయ పార్టీలు కావాలని పని కట్టుకొని ప్రభుత్వం పైన దుష్ప్రచారాలు చేస్తున్నారని అలాంటి మాటలు నమ్మొద్దని ప్రజలకు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేద్దామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ కరుణాకర్ రావు,మార్కెట్ చైర్మన్ లావణ్య రెడ్డి, వైస్ చైర్మన్ ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్లు బిక్షపతి,రాజు జిల్లా నాయకులు అయోధ్య, శ్రీనివాస్, ఎడ్ల వెంకటస్వామి,కనకయ్య, సత్యనారాయణ రెడ్డి, ఎడ్ల వెంకటయ్య, రమేష్, పెద్దిరెడ్డి, జైపాల్ రెడ్డి, అనిల్, శ్రీనివాస్ సర్పంచ్ లో మాజీ ఎంపీటీసీలు వ్యవసాయ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేకాధికారి నీరజ ఆధ్వర్యంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై శిక్షణ కార్యక్రమం





**తరంగాలు/పర్వతగిరి:** సోమవారం రోజు మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మండల ప్రత్యేకాధికారి నీరజ అద్యక్షతన మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన ఎన్యూమరేటర్లకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) మీద శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి 150 నుండి 175 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ ఆయా కుటుంబాల పూర్తి వివరాలు సేకరించాలని,ఇట్టి సర్వే లో ఎలాంటి అలసత్వం వహించకుండ ప్రభుత్వం ఇచ్చిన తేదీల్లో సర్వే పూర్తి చేసి డాటా ఎంట్రీ కూడా ఎలాంటి తప్పులు లేకుండా చేయాలని ఎన్యూమరేటర్లను ఆదేశించారు. ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు అందరూ కూడా మొదటగా సర్వే చేసే ఇండ్ల వివరాలు సేకరించి అన్ని ఇళ్లకు స్టికెర్స్ అంటించి కుటుంబ యజమాని వివరాలు అన్ని కూడా నవంబర్ 8 వ తేదీ లోపు ఫామ్ లో నింపాలని చెప్పారు. నవంబర్ 9 వ తేదీ నుండి అన్ని గ్రామాల్లో సర్వే మొదలు కావాలని ఆదేశించారు. ఏనుగల్లు పంచాయతీ కార్యదర్శి గుగులోతు యాకూబ్ నాయక్ సర్వే ఫామ్ ఎలా నింపాలో ఒక్కొక్క కాలం వారిగా వివరించారు. అలాగే ఎంఎన్ఓ లింగా రెడ్డి మాట్లాడుతూ అందరూ ఎన్యూమరేటర్లు సజావుగా సర్వేను విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నీరజ,ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్,ఎంఎన్ఒ లింగా రెడ్డి, ఏపిఒ సుశీల్ కుమార్,ఏ ఎస్ ఒ స్రవంత్,పంచాయతీ కార్యదర్శి గుగులోతు యాకూబ్ నాయక్, కార్యాలయ సూపరింటెండెంట్ రూపేష్, ఎన్యూమరేటర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పురస్కారం అందుకున్న చొల్లేటి సోమ నర్సింహ్మా చారికి సన్మానం




**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** ప్రభుత్వానికి, ప్రజలకు మధ్యన ప్రజా సమస్యల పరిష్కారం కోసం పత్రికా విలేకరులు వారధిగా పనిచేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా డైరెక్టర్ , ఈనాడు సీనియర్ జర్నలిస్ట్ చొల్లేటి సోమ నర్సింహ్మ చారి ఉత్తమ విలేకరిగా జాతీయ పురస్కారం అందుకున్న సందర్భంగా సోమవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ, మోత్కూరు మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. డాక్టర్ గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో విలేకరుల పాత్ర కీలకమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చొల్లేటి సోమ నర్సింహ్మా చారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్లు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ,పన్నాల శ్రీనివాసరెడ్డి, మోత్కూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఓ సత్యనాథ్, మెట్టుమంగేష్, ఉపాధ్యక్షుడు ముప్పా వెంకటరెడ్డి ,కోశాధికారి బుస్స రవి, యూత్ వింగ్ జిల్లా అధ్యక్షుడు బీసుమచ్చగిరి, సింగిల్ విండో మాజీ చైర్మన్ చింతల విజయభాస్కర్ రెడ్డి, రెడ్ క్రాస్ ప్రతినిధులు డాక్టర్ మధు, డాక్టర్ చంద్రమౌళి, మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య, తమ్మినేని శ్రీనివాసరావు, లేంకల వేణు, బద్దం నాగార్జున రెడ్డి, వెంకట్ రెడ్డి, ఉయ్యాల అంజయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జి రామచంద్రయ్య గౌడ్, అనిల్ పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ ఇటీకాల పురుషోత్తం ను కలిసిన సిరబోయిన మల్లేష్ యాదవ్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటిక్యాల పురుషోత్తం ను సిరబోయిన మల్లేష్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఉన్నత విద్యల పైన ప్రభుత్వం తీసుకున్నటువంటి అంశాల పైన సుదీర్ఘ చర్చ జరిగింది. బడుగు బలహీన వర్గాలకు ఉన్నతమైన స్థానాన్ని కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వ్యవస్థ పైన తీసుకుంటున్నటువంటి అంశాలను స్వాగతిస్తున్నామని తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి..

**-ఎస్ ఎఫ్ ఐ డిమాండ్**




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెరిగిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్ సైదా నాయక్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ అనేక పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులు చదువుతున్న హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలను పెంచడం జరిగింది గత మెస్ చార్జీలు తక్కువగా ఉండటం వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోవడం జరిగిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం మెస్ ఛార్జీలను గతంలో 1వ తరగతి నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 రూపాయలు 8వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు 1100 రూపాయలు ఇంటర్మీడియట్ పీజీ విద్యార్థులకు 1500 రూపాయలతో భోజనం అందిస్తున్నప్పుడు వారానికి రావాల్సిన మెనూ లో గుడ్లు, స్నాక్స్, అరటి పండ్లు, ప్రతిరోజు రాకుండా పౌష్టికారమైన భోజనం అందించడంలో ఈ మెనూ సరిపోవడం లేదని ఉద్దేశంతో ఇప్పుడు 1వ తరగతి నుండి 7వ తరగతి విద్యార్థులకు 1330 రూపాయలు 8వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు 1540 ఇంటర్ పీజీ విద్యార్థులకు 2100 తో మెనూ పెంచడం జరిగింది. పెంచిన మెనూ ప్రకారం ఫర్ క్యాపిటల్ ఆధారంగా మెనూను తయారుచేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు అదేవిధంగా హాస్టల్లో ట్యూటర్లను నియమించాలని కోరారు మెనూ పాటించకుండా టూటర్లను నియమించకుండా హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి నుమాన్ మిర్యాలగూడ మండల అధ్యక్షుడు మనీ నాయక్ అనిల్ సాయి సూర్య రవి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్ జి ఎఫ్ బాస్కెట్ బాల్ బహుమతులు అందజేసిన అడిషనల్ ఎస్పీ





**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** ఎస్ జి ఎఫ్ 68 వ బాస్కెట్ బాల్ క్రీడోత్సవాలు చివరి రోజు ఫైనల్ మ్యాచ్ లు ఉదయం కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మహబూబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ మరియు కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి క్రీడాకాలను పరిచయం చేసుకొని అభినందించడం జరిగింది. ఈరోజు ఉదయం జరిగిన మ్యాచులు వివరాలు : బాలికల విభాగంలో సెమీఫైనల్ మ్యాచ్ ఖమ్మం జిల్లా జట్టుపై రంగారెడ్డి జిల్లా 15-23 స్కోర్ తో విజయం సాధించింది, అదేవిధంగా నిజాంబాద్ జట్టుపై హైదరాబాదు 22-25 విజయం సాధించింది. బాలుర విభాగంలో సెమీఫైనల్ మ్యాచులు ఖమ్మం జిల్లా జట్టుపై రంగారెడ్డి జిల్లా 21- 35 విజయం సాధించింది. అదేవిధంగా నిజాంబాద్ జట్టుపై హైదరాబాద్ జట్టు 21-23 విజయం సాధించింది. అనంతరం ఫైనల్ కు బాలిక విభాగంలో రంగారెడ్డి వర్సెస్ హైదరాబాద్ జట్టు చేరుకున్నాయి. అదేవిధంగా బాలుర విభాగంలో ఫైనల్కు రంగారెడ్డి వర్సెస్ హైదరాబాదు జట్లు చేరుకున్నాయి కాగా మూడో స్థానం సంయుక్తంగా ఇవ్వడం ఈక్వల్ గా,నిజాంబాద్ వర్సెస్ ఖమ్మం మరియు ఖమ్మం వర్సెస్ నిజామాబాద్ బాలుర బాలిక విభాగంలో పోటీ పడ్డాయి. కాగా ఫైనల్స్ మ్యాచ్ బాలుర విభాగంలో హైదరాబాద్ జట్టుపై రంగారెడ్డి జట్టు 18-8 స్కోర్ తో విజయం సాధించింది. అదేవిధంగా బాలికల విభాగంలో,19-6 విజయం సాధించింది. బాలికల విభాగంలో ఫైనల్స్ మ్యాచ్లో రంగారెడ్డి వర్సెస్ హైదరాబాద్ జట్లు తలపడ్డాయి అదేవిధంగా బాలుర విభాగంలో రంగారెడ్డి వర్సెస్ హైదరాబాద్ జట్లు ఫైనల్లో తలపడ్డాయి. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కేసముద్రం గంటా సంజీవరెడ్డి సి ఐ సర్వయ్య కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ హెచ్ఎం రాజు మరియు కలవల హెచ్ఎం బండారు నరేందర్, డివైస్ ఓ జ్యోతి, అల్లం నాగేశ్వరావు రావుల మురళి ఆర్గనైజ్ సెక్రెటరీ డైరెక్,పిడి కొమ్ము రాజేందర్ కొప్పుల శంకర్ తదిరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ విద్య పూర్తయ్యే వరకు మీనాక్షి కి అండగా ఉంటా....

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు..**





**తరంగాలు/పర్వతగిరి:** ఎంబిబిఎస్ విద్య పూర్తి అయ్యే వరకు మీనాక్షి కి ఏ అవసరం ఉన్న తన వంతు సహాయ,సహకారాలు అందిస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు హామీ ఇచ్చారు. పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన మునిగే మీనాక్షి ఇటీవల ఎంబిబిఎస్ సీట్ సాధించింది. సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు స్వయంగా మీనాక్షి నివాసానికి వెళ్లి వైద్య,విద్య పరికరాలను అందజేశారు. అనంతరం ఆమె తల్లిదండ్రులు సునీత చంద్రశేఖర్ లను శాలువా తో సత్కరించి అభినందించి,ఆర్థిక సహాయం చేశారు. ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు,జిల్లాకు మంచి పేరు,ప్రఖ్యాతలు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం మీనాక్షి తో కలిసి వారి ఇంట్లో ఎమ్మెల్యే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన యాస కవిత ఇంద్రారెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** బి ఆర్ ఎస్ మహిళా నేత , ఆత్మకూరు(ఎం) గ్రామా తాజా మాజీ ఎంపీటీసీ సభ్యురాలు యాస కవిత ఇంద్రారెడ్డి కోలనుపాకలో కొలువైన పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా యాస కవిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఎంతో పరమ పవిత్రమైన కార్తీక మాసంలోని మొదటి సోమవారం సందర్భంగా పరమేశ్వరున్ని దర్శించుకొని శివ లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి శివయ్య ఆశీస్సులు తీసుకున్నారు . ఆత్మకూరు(ఎం) మండల ప్రజలకు కార్తీక మాస శుభాకాంక్షలు తెలిపారు . పార్వతి పరమేశ్వరుల ఆశీర్వాదంతో ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు . ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పల్లవి , స్వాతి , మణెమ్మ తదితరులు పాల్గొన్నారు .


# మాదిగల ధర్మం యుద్ధ మహాసభను విజయవంతం చేయాలి



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** సోమవారం కేసముద్రం మండలంలో కేసముద్రం పట్టణంలో కిష్టాపురం ఎస్సీ కాలనీలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేసముద్రం మండల ఇన్చార్జి కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేసి డిసెంబర్ నెలలో హైదరాబాదులో జరగనున్న మాదిగల ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయడంలో భాగంగా మండలంలోని గ్రామం మరియు మండల కమిటీలు నూతనంగా నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలుపరచుకోవడం కోసం ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్యాన్ని వీడి త్వరలో చేపట్టాలని డిమాండ్ చేయడం జరిగినది అదేవిధంగా ఈనెల పదో తారీఖున కేసముద్రం మండల నూతన కమిటీని ఎన్నుకోవడంలో మాదిగలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునివ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో బిరు యుగంధర్ మాదిగ కొంగరి రమేష్ మాదిగ విహెచ్పిఎస్ నాయకులు నేరెళ్ల సురేష్ మాదిగ కొంగరి నవీన్ మాదిగ గుండె యాకయ్య మాదిగ పాల్గొనడం జరిగినది.

# ప్రధాన రహదారినీ బాగు చేయించండి సార్..

**-కలెక్టర్ కు సామాజిక కార్యకర్త, లాయర్ కర్నె రవి వినతి**




**పినపాక /తరంగాలు** మణుగూరు ఏటునాగారం ప్రధాన రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని, ప్రజలు వాహనదారుల ఇబ్బందులను గుర్తించి రహదారిని బాగు చేయించండి సార్ అంటూ సామాజిక కార్యకర్త, ప్రముఖ న్యాయవాది కర్నె రవి అధికారులను డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి రహదారి అధ్వానంగా ఉన్న ఏమాత్రం అధికారులు పట్టించుకోవటం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ను కలసి వినతి పత్రం అందజేశారు. అనంతరం రవి విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ఈ రహదారిని పునరుద్ధరించ లేదని, మరమత్తులు చేపట్టలేదని, ఆయన విమర్శించారు. జిల్లాలో అన్ని ఎమ్మెల్యేల స్థానాలు, ఎంపీ స్థానాలకు కాంగ్రెస్ కు ఓట్లు వేసి ప్రజలు గెలిపిస్తే అధికారం చేపట్టిన తర్వాత ప్రజా ప్రభుత్వం ప్రజానీకానికి గుంతల రోడ్లు బహుమానంగా ఇచ్చిందని ఆయన ఘాటుగా విమర్శించారు. గెలపొందిన ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారు ? ప్రజల గోడు పట్టదా ప్రజల జీవన పరిస్థితి పట్టదా ? ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. మణుగూరు నుండి భద్రాద్రి పవర్ ప్లాంట్ వరకు నుండి ప్రధాన రహదారి పెద్ద గోతులతో దర్శనమిస్తుందని, ప్రజలు వెళ్లాలన్న తిరిగి మణుగూరు కి రావాలన్నా అనేక అవస్థలు పడాల్సి వస్తుందన్నారు. రోడ్డు అడుగడుగునా గుంతలు పడుతున్నా, అనేక రకాల ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోతున్న స్థానిక ప్రజా ప్రతినిధులు కనీసం గుంతలు పూడ్చే ప్రయత్నం కూడా చేయలేదంటే ప్రజానీకం పట్ల, ప్రజల రవాణా పట్ల వారికి ఎలాంటి చిత్తశుద్ధి ఉందో స్పష్టంగా అర్థం అవుతుందని ఆయన తెలిపారు. భారీ గోతులు కంకర తో దుమ్ము దూళితో ప్రజల నరకయాతన కనీసం రోడ్డు మరమ్మతులు చేపట్టాలన్న ఇంకిత జ్ఞానం కూడా ప్రజాప్రతితులు లేకపోవడం దురదృష్టమని ఆయన విమర్శించారు. గతంలో తూ తూ మంత్రంగా అధికారులు మరమ్మతులు చేతులు దులుపుకున్నారని పేర్కొన్నారు. మణుగూరు ప్రధాన రహదారి కనుక రహదారి మరమ్మతులను తక్షణమే చేయాలని కోరారు. రహదారి మార్గమధ్యలో గోతులను కూడా పూడ్చాలన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా ఇన్చార్జి మంత్రి జోక్యం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం నుండి రోడ్ల నిర్మాణం కోసం, మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేసి తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అలా చేపట్టకపోతే రాబోయే కాలంలో రహదారులు దిగ్బంధనం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# కేసముద్రం మండలంలో టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభం

**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం మండలంలో సోమవారం టిడిపి మండల పార్టీ కన్వీనర్ ఏషబోయిన ఎల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో టిడిపి పార్టీ సభ్యత్వ ప్రారంబ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్లమెంట్ అదహక్ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే,తెలుగుదేశం పార్టీ పార్టీ ఉపాధ్యక్షులు బండి పుల్లయ్య, మాజీ రాష్ట్ర పార్టీ కార్యదర్శి యండి ఇమామ్ హాజరై టిడిపి సభ్యత్వ నమోదు కార్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి పుల్లయ్య మాట్లాడుతూ తెలుగుదేశం తెలుగుదేశం పార్టీ తెలుగువారి పార్టీ అని, టిడిపి ఆధ్వర్యంలోనే అన్ని సంక్షేమ కార్యక్రమాలకు అంకురార్పణ జరిగిందని, భవిష్యత్తులో కూడా తెలుగుదేశం పార్టీ పునర్ వైభవం వస్తుందని, ఆ విషయం తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త మనసులో ఉందని, దానిని బయటికి తీసెలా ప్రతి పార్టీ అభిమాని, కార్యకర్త క్షేత్రస్థాయి నుండి కృషిచేయాల్సిన అవసరం ఉందని, పార్టీ అభిమానులు పార్టీకి తిరిగి వచ్చి ప్రస్తుతం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకొని, పార్టీ సభ్యత్వం చేయటం ద్వారా గుర్తింపు పొంది పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం




ద్వారా గతంలో రెండు లక్షల ఇన్సూరెన్స్ నుంచి 5 లక్షల వరకు ప్రమాద బీమా పెంచారని, చనిపోతే పది వేలు మట్టి ఖర్చులు, పిల్లల చదువు ఖర్చు కు పార్టీ సహాయం చేస్తుందని, ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు ఉన్నారని, వారిని గుర్తించి పార్టీ సభ్యత్వనమోదు చేసి భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కేసముద్రంమండల కార్యకర్తలకు ఈ సందర్భంగా బండి పుల్లయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ఏషబోయిన ఎల్లయ్య తో పాట కురవి మండల పార్టీ కన్వీనర్ పిరం వీర స్వామి,కేసముద్రం మండల గ్రామనాయకులు మల్లేష్, ముత్తయ్య, హర్లా నాయక్, గుగులోత్ రమేష్, వాగ్యా తదితరులు పాల్గొన్నారు

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం





**-దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు...**
**-రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది**
**-ధాన్యం కొనుగోలులో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తప్పవు ..**
**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**





**తరంగాలు ప్రతినిధి/ పర్వతగిరి:** రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని,రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం పర్వతగిరి మండల కేంద్రంలో నవ జ్యోతి గ్రామెక్య సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మండల పరిధిలోని కల్లెడ గ్రామంలో జ్యోతి గ్రామైక్య ఐకెపి వారి ఆధ్వర్యంలో.. ముంజుల కుంట తండాలో పిఎసిఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు. ఇక భారతదేశానికి ఆనాడు రైతులకు లక్ష రుణమాఫీ,నేడు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదని,దేశానికే అన్నం పెట్టే ధాన్యగారంగా తెలంగాణ మారుతుందని అన్నారు. ప్రతి దాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ సమాఖ్య మహిళలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన రైతులకు ఋణాలు పంపిణి





**-చెన్నారావుపేట పిఏసిఎస్ పరిధిలో 1100 మంది రైతులకు రుణాలు...**

**-ఎకరానికి రూ.50వేల చొప్పున రూ.లక్ష పరిమితితో రైతులకు రుణాలు ఇవ్వడం జరుగుతుంది**

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదా...**

**తరంగాలు/చెన్నారవుపేట:** నర్సంపేట నియోజక వర్గ పరిధిలోని చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నూతన రైతులకు ఋణాల పంపిణి కార్యక్రమంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి,వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదా తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో 1100 మంది రైతులకు రుణాలు ఇవ్వడానికి కావలసిన నిధులు మంజూరు చేశామని,జిల్లా సహకార అధికారి పర్యవేక్షణలో ఎకరానికి యాభై వేల రూపాయల చొప్పున లక్ష రూపాయల పరిమితితో రైతులకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రైతులు పండించిన పంటలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు పంటలను విక్రయించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు.రైతులు పండించిన పంటలను మార్కెట్ కి తెచ్చే సమయంలో పంటలను ఆరబెట్టి తేమ శాతం 17 శాతం లోపు ఉంటే గరిష్ట ధర వస్తుందని,కావున పత్తి,వరి పంటలను తేమ లేకుండా తీసుకురావాలని అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొంటుందని ఈ సందర్భంగా మాధవ రెడ్డి తెలిపారు.

-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ

ఎలాంటి గందరగోళం, పొరపాట్లకు తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు. అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, కొనుగోలు కేంద్రాలతో పాటు మిల్లుల వద్ద ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ వెంటవెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు.అన్ని కేంద్రాలకు సరిపడా గన్నీ బ్యాగులు సమకూర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం నర్సంపేట మార్కెట్ యార్డ్ లో ఉమామహేశ్వర కాటన్ జిన్నింగ్ మిల్ ను శాసనసభ్యులు, కలెక్టర్ లు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి, డిసిఓ నీరజ సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక కమిషన్ ద్వారానే బీసీ కులగణను చేపట్టాలి

**-బీసీ కులగణనలో కుటుంబ, రాజకీయ,ఆర్థిక అంశాల సర్వే ఎందుకు...?**

**-బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్**

**తరంగాలు/నర్సంపేట ఆర్సి:** ప్రత్యేక కమిషన్ ద్వారానే బీసీ కులగణను చేపట్టాలని ,బీసీ కులగణనలో కుటుంబ, రాజకీయ,ఆర్థిక అంశాల సర్వే ఎందుకని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ ప్రశ్నించారు.సోమవారం నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ బిసి కులగణనను హైకోర్టు సూచించిన విధంగా ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేసిన తర్వాతనే చేపట్టాలని కోరారు.ఇప్పుడున్న కమిషన్ ద్వారా బీసీ కులగణన చేపట్టినట్లయితే రిజర్వేషన్ల ప్రక్రియ మరింత ఆలస్యం అయ్యే ప్రమాదం ఉందన్నారు. బిసి కులగనన పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ సర్వే చేపడుతుంది. కుల గణనకు సంబంధం లేని అనేక అంశాలను సర్వేలో చేర్చి ప్రజలను ఆందోళనకు గురిచేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు




42 శాతం స్థానిక సంస్థలు ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలి రిజర్వేషన్ ప్రక్రియను త్వరగా తేల్చి స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కెవి జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు,బిఆర్ఎస్ పట్టణ ప్రచార కార్యదర్శి,మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివా,స్ కౌన్సిలర్లు ఎండి పాషా, నాగిశెట్టి ప్రసాద్,గందె చంద్రమౌళి, రామసాయం సుధాకర్ రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షులు పెండ్యాల యాదగిరి,పట్టణ నాయకులు బండి ప్రవీణ్,శివరాత్రి స్వామి, మంద ప్రసాద్,మద్దెల సాంబయ్య గౌడ్,పెరుమాండ్ల రవి,సుందరగిరి క్రాంతి,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా చేయాలి..

**-మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు**

**తరంగాలు/ పరకాల** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ఏలాంటి తప్పులు లేకుండా చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అన్నారు ఈ నెల 6 వ తేదీ నుండి మండలం లోని అన్ని గ్రామాలలో ప్రతి కుటుంబం యొక్క పూర్తి వివరాలను సర్వే చేయడానికి గాను జిల్లా కలెక్టర్ 41 ఎన్యుమరేషన్ బ్లాక్ లకు 45 మంది ఎన్యుమరేటర్లను 6 గురు సూపర్వైజర్ లను నియమించారని వారందరికీ సోమవారం రోజున పరకాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా యంపియస్ఓ కుమారస్వామి పూర్తి స్థాయిలో అవగాహన



కల్పించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి యస్ రమాదేవి, ఐసీడీఎస్ సూపర్వైజర్ కే.పుణ్యవతి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, సీఏలు, వీఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించిన వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ సభ్యులు**





**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:** ఎన్నో ఏళ్ళుగా వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా )కమిటీ సభ్యులు అడిషనల్ కలెక్టర్ ఎం విజయలక్ష్మి ని కోరారు. సోమవారం హన్మకొండలోని కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రెస్ క్లబ్ సభ్యులు అడిషనల్ కలెక్టర్ ఎం విజయలక్ష్మికి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్, అధ్యక్షులు మల్లెపాక కుమార్,ప్రధాన కార్యదర్శి నాంపల్లి మల్లేశం,ఉపాధ్యక్షులు మునుకుంట్ల దేవేందర్,బుర్ర వెంకటరమణ,ట్రెజరరీ పిట్టల భాస్కర్,ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్,కార్యవర్గ సభ్యులు గడ్డం రాజేందర్,కత్తి వేణు,సమ్మెట రాజు,తాళ్లపల్లి హరీష్,మల్యాల నరేందర్, సట్ల అనిల్,వాంకుడోతు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కులగణన సర్వే విజయవంతం చేయాలి





**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణన పై సోమ వారం ఎన్యుమారెటర్ లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీడీవో ఉదయశ్రీ, డిప్యూటీ తహసీల్దార్ ఎర్రయ్య ల ఆధ్వర్యంలో సోమవారం కేసముద్రం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో బిసి కులగణనపై అధికారులకు, టీచర్లకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో రిసోర్స్ పర్సన్ లు గనె యాదగిరి, వై అశోక్ లు సర్వేపై పూర్తి అవగాహన కల్పించారు. గ్రామాల వారిగా కులగణన చేసేందుకు ఆ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సమావేశంలో సూచించారు. అనంతరం ఉన్నతాధికారులచే వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం ఎంపీడీవో ఉదయశ్రీ, డిప్యూటీ తహశీల్దార్ ఎర్రయ్య, ఎంఈఓ కాలేరి యాదగిరి, ఐకెపి ఎపిఎం రాజీర్, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

# టి పి ఎస్ సి ఎఫ్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా నాగవెల్లి రంజిత్ కుమార్



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం :** తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరమ్ ( టి పి ఎస్ సి ఎఫ్) రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా నాగవెల్లి రంజిత్ కుమార్ ఎన్నికయ్యారని టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ ఉద్యోగుల జాక్ చైర్మన్ మారం జగదీశ్వర్ తెలిపారు. టీఎన్జీవో భవన్ -నాంపల్లి హైదరాబాద్ లో జరిగిన ఎన్నికల్లో గెలుపొందారని ఈ సందర్భంగా తెలియజేశారు.ప్రస్తుతం రంజిత్ కుమార్ కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామ కార్యదర్శి గా పని చేస్తున్నారు.గత 18 ఏళ్లుగా జిల్లా మరియు రాష్ట్రంలో ని పంచాయతీ కార్యదర్శుల సమస్యల పై అనేక పోరాటాలు చేయడం, వారి హక్కుల సాధన కొరకు కృషి చేశారు.వారి పోరాటానికి గుర్తింపు గా జిల్లా అధ్యక్షులు గా,రాష్ట్ర నాయకులుగా కూడా గతంలో పని చేయడం జరిగింది.రాష్ట్ర నాయకుడుగా మరోసారి ఎంపిక కావడం పట్ల మహబూబాబాద్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు లు వడ్డెబోయిన శ్రీనివాస్,టీఎన్జీవో అధ్యక్షులు ఎండి రఫీ మరియు జిల్లాలో ని పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మరోసారి బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆసరా పింఛన్ దారుల పింఛన్ పెంపు కోసం నవంబర్ 26న చలో హైదరాబాద్

**-కాళ్ల జంగయ్య**

**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
సోమవారం రోజు వరంగల్ జిల్లా కేంద్రంలో క్రిస్టియన్ కాలనీ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్పిఎస్) జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జిల్లా అధ్యక్షులు బాబు రాజు యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వికలాంగులకు 6000 వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు చేనేత గీత కార్మికులకు బీడీ కార్మికులకు 4000 రూపాయలు పెన్షన్ పింఛన్ పెంచుతామని చెప్పి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆసరా పింఛన్దారులను మర్చిపోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవాచేశారు.పక్క రాష్ట్రంలో వికలాంగుల పెన్షన్ వృద్ధుల వితంతుల పెన్షన్ పెంచితే బంగారు తెలంగాణలో మాత్రం పింఛన్ పెంచకపోవడం పింఛన్ పెంచకపోవడం ఏమిటని ప్రశ్నించారు ఆంధ్రప్రదేశ్ లో ఆసరా పింఛన్ పెంచి ప్రతినెల 1వ తారీఖునే ఇంటింటికి వెళ్లి పింఛన్లు ఇవ్వడం జరుగుతుంటే తెలంగాణలో మాత్రం 30వ తేదీ జరిగిన పెన్షన్స్ అందజేస్తే లేరంటే ఆసరా పింఛన్దారుల మీద ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుంది.కనుక పింఛన్లు పెంచమని కనీసం



ప్రతిపక్షాలైన ఆసరా పింఛన్దారుల పక్షాన పోరాటం చేస్తారని అనుకుంటే వారు కూడా పించన్ దార్ల పక్షాన నిలబడక పోవడం విడ్డూరంగా ఉందని తెలిపారు ఆసరా పింఛన్దారులకు అండగా ఉండి పోరాటాన్ని ముందుకు తీసుకెళుతున్న ఏకైక వ్యక్తి మందకృష్ణ మాదిగ ఈ మధ్య రోజులలో హైదరాబాదులో ప్రెస్ మీట్ పెట్టి పింఛన్లు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వంపై తాడోపేడో తెలుసుకోవడం కోసం ఉద్యమ కార్యచరణ ప్రకటించారు. నవంబర్ 1నుండి16 వరకు అన్ని జిల్లాల సదస్సులు నిర్వహించి నవంబర్ 17 నుండి 23 వరకు అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే లక్షలాది మందితో నవంబర్ 26న చలో హైదరాబాద్ చేపట్టి తీరుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్ స్వామి వికలాంగుల కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్,వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శి చిట్టి రాజు,రాష్ట్ర నాయకులు వినోద్ రెడ్డి,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చెలగోల వెంకన్న,హన్మకొండ కన్వీనర్ అమర్ రాజ్ స్వామి,కో కన్వీనర్ సింగారపు స్వామి, వరంగల్ జిల్లా తూర్పు ఇంచార్జి కన్నూరి చంద్రశేఖర్, జనగాం జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి,వెలుపుల వెంకన్న జిల్లా నాయకులు తదిరులు పాల్గొన్నారు.

# నల్లగొండకు తరలిన మాదిగ దండోరా నాయకులు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ (ఎం) మండలం నుండి ఉమ్మడి నల్లకగొండ జిల్లాలో ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి మాదిగల ధర్మయుద్ధ స్కన్నాహేక సదస్సుకు ఆత్మకూర్ (ఎం) మండలం నుండి యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఆధ్వర్యంలో తరలి వెళ్లడం జరిగింది. యస్సి వర్గీకరణ అమలు చేయకపోవడం వలన మాదిగలు, ఉపకులాలు భర్తీ అవుతున్న ఉద్యోగాల్లో, విద్య అవకాశాల్లో నష్ట పోతున్నాం అని యస్సీ వర్గీకరణ అయ్యేదాక పోరాటం కొనసాగిస్తాం అని అన్నారు.సభకు తరలి వెళ్లిన వారిలో యం యస్ పీ, యం ఆర్ పీ యస్, యం ఎస్ ఎఫ్ నాయకులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మందుల లింగ స్వామి మాదిగ, పందుల భిక్షపతి మాదిగ,గజ్జెల్లి పవన్ మాదిగ, జన్నాపాల శేఖర్ మాదిగ, కొమ్ము మత్స్యగిరి మాదిగ, కానుకుంట్ల నవీన్ మాదిగ, కొమ్ము రాజు మాదిగ, గజ్జెల్లి పెద్ద కిష్టయ్య మాదిగ,మేడి స్వామి మాదిగ, కదిరే సాయి వినయ్ మాదిగ, గజ్జెల్లి మధు మాదిగ, గడ్డం గణేష్ చిందు తదితరులు ఉన్నారు.

# రఘునాథపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం

**-ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన బొలెరో**
**-రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి**



**తరంగాలు/రఘునాథపల్లి**



ద్విచక్ర వాహనాన్ని బొలెరో వాహనం ఢీ కొట్టడంతో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం బానాజీపేట కాల్వలపల్లి గ్రామాల మధ్య చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని బానాజీపేట గ్రామానికి చెందిన రచ్చ శ్రీహరి తండ్రి వెంకటయ్య (56)సంవత్సరాలు వృత్తి వ్యవసాయం తన హీరో హొండా బైక్ పై సోమవారం ఉదయం 9:36 గంటలకు జనగామ వెళ్తుండగా కాల్వలపల్లి గ్రామ శివారులో ఉన్న పెద్దాపురం యాదగిరి పొలం వద్దకు చేరుకున్నాడు.ఈ క్రమంలో శ్రీమన్నారాయణ పురం వైపు నుండి బానాజీపేటకు ఎదురుగా వచ్చే బొలెరో క్యాంపర్ వెహికల్ అతివేగంతో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది.దింతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న రచ్చ శ్రీహరి కి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. స్థానికుల సహాయంతో కుటుంబ సభ్యులు శ్రీహరిని చికిత్స నిమిత్తం జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు శ్రీహరి మృతి చెందినట్లు వెల్లడించారు.బొలెరో క్యాంపర్ వెహికల్ డ్రైవర్ కొలుపుల రాజు తండ్రి నరసయ్య (26) గా గుర్తించారు.బొలెరో వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి మానాన్న రచ్చ శ్రీహరి మృతికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుని పెద్ద కుమారుడు రచ్చ వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు రఘునాథపల్లి ఎస్సై నరేష్ తెలిపారు.

# శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే..



**తరంగాలు/ పరకాల**
కొద్ది రోజులుగా కంటి సమస్యతో బాధపడుతున్న పరకాల సీనియర్ బిఆర్ఎస్ నాయకులు నేతాని శ్రీనివాస్ రెడ్డి ని హన్మకొండలోని వారి నివాసంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో పరకాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి, కార్పొరేటర్ సుంకరి శివకుమార్ తదితరులు ఉన్నారు.

# శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయం లో మహా అన్న ప్రసాదం...

**-ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..**
**-ఆలయంలో ప్రత్యేక పూజలు మాజీ ఎమ్మెల్యే**



**తరంగాలు/ పరకాల**
పరకాల పట్టణంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక మాసం మొదటి సోమవారంను పురస్కరించుకొని పరకాల వ్యవసాయ మార్కెట్ మాజి చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు బండి సారంగపాణి ఏర్పాటుచేసిన మహా అన్న ప్రసాద కార్యక్రమమాన్ని పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. మొదటగా ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ పరమేశ్వరుడి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరినట్లు వారు తెలిపారు. అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే ప్రారంభించారు. అన్నప్రసాద కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆయల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ మరియు పరకాల, నడికూడ మండలాల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



# డీఎస్పీ ఉద్యోగానికి రాజీనామా చేసిన మధనం గంగాధం

**-పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాజకీయాల్లోకి ప్రవేశించడాన్ని ఆహ్వానిస్తున్న బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర కార్యదర్శి సిరిశాల సీనయ్య, ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
బేడ బుడగ జంగం సమాజానికి సేవలు చేసేందుకు తన ఉద్యోగం అడ్డు వస్తుందని బేడ బుడగ జంగం కులానికి సమాజం పట్ల సరైన నాయకత్వం లేకపోవడం వల్లతాను ఎంతో కలత చెంది ఇక పూర్తిస్థాయి కుల సేవకు,సమాజ సేవకు తన వంతు సేవలు అందించాలని డీఎస్పీ ఉద్యోగాన్ని తృణప్రాయంగా వదిలేయటాన్ని మేము ఆహ్వానిస్తున్నామని వారి పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సిరిసాల సీనయ్య తోపాటుగా తెలంగాణ రాష్ట్ర బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య రాజకీయాలలో విజయం సాధించాలని అలాగే బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద ప్రజలకు తనవంతుగా సేవ చేయాలని





ఈ సందర్భంగా కోరడం జరిగింది.అంధకారంలో ఉన్న బేడ బుడగ జంగం సమాజానికి జ్ఞానవంతమైన సమాజం వైపు అడుగులు వేపించే ఆలోచన విధానంతో తన డిఎస్పి ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తిస్థాయి కుల సేవకు రావడం ఎంతో సాహసోపేతమైన నిర్ణయని ఇట్టి నిర్ణయాన్ని గౌరవిస్తూ ప్రస్తుత తరుణంలో మధనం గంగాధర్ కి తెలంగాణ రాష్ట్ర బేడ బుడగ జంగం తరుపున సిరిశాల సీనయ్య పూర్తిస్థాయి మద్దతు తెలియజేస్తూ రాబోయే తరాలకు మార్గదర్శకంగా నాయకత్వాన్ని తయారు చేసే విషయంలో మదనం గంగాధర్ వెంట సైన్యంలా యువత తమవంతుగా పని చేయాలని తన ఆలోచనలను,తన లక్ష్యాలను అధిరోహించే క్రమంలో తన వెన్నంట బహుజన ముక్తి పార్టీ తరపున మరియు బుడగజంగా కుల సంఘం తరపున ఉంటామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

# నిరుద్యోగ యువతకు ప్రభుత్వం నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలి

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేము అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతి, యువకులకు 4016/- రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిందని దానిని వెంటనే అమలు చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం డి వైఎఫ్ఐ మండల మహాసభ మండల కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జరిగింది. ఈసందర్భంగా ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు యూత్ డిక్లరేషన్ పేరుమీద రాష్ట్రంలో ఉన్న యువతీ యువకులకు అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక పూర్తిగా విస్మరించారని వారు అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేరుకే జాబ్ క్యాలెండర్ ను ప్రకటించిందని కాని దాని విధి విధానాలను రూపొందించలేదని వెంటనే జాబ్ క్యాలెండర్ విధి విధానాలను రూపొందించి ఉద్యోగ



నియామకాలు చేపట్టాలని, రాష్ట్రంలో యూత్ కమిషన్ ను ఏర్పాటు చేసి వారి సంక్షేమం కోసం కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలో అనేక మంది డిగ్రీలు,పీజీ లు చేసి ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మారి దిక్కు తోచని పరిస్థితి లో ఉన్నారని, యువజనులు అనేక చెడు వ్యసనాలు బానిస అవుతున్నారని వాటి బారిన పడకుండా ఉండాలని, గ్రామాల్లో గంజాయి, మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వంటివి విచ్చల విడిగా దొరుకుతున్నాయని వాటిని అరికట్టాలని అన్నారు. ఈ నెల 10,11 తేదీలలో వలిగొండ మండల కేంద్రంలో జిల్లా మహాసభలు జరుగుతున్నాయని యువకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్, ద్యానబోయిన యాదగిరి,వడ్డెమాన్ మధు,దేశపాక బాబు,ఆకుల రాజు, పెద్దబోయిన బీమరాజు, మారబోయిన ప్రశాంత్, జరుగుమళ్ల శ్రీకాంత్, అనగంటి గణేష్, నల్లగంటి మల్లేష్, మల్లేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని బిసి కాలనికి చెందిన మాదగోని అంజమ్మ మరణించడం జరిగింది.వారి కుటుంబానికి మనోధైర్యం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త కొండూరు భాస్కర్ గౌడ్ 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గరిసేరవి,బత్తిని పాండు,ఎం ఎస్ గౌడ్,ఎం.డి.కుర్షిద్ పాష,మైసోళ్ళ వెంకటేష్,మైసోళ్ళ ప్రవీణ్ కుమార్, సోమేశ్,గుండాల సాయి,ఉపేందర్, బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన

### గ్రామ పార్టీ అధ్యక్షుడు వట్టి తిరుపతిరెడ్డి...



**తరంగాలు/ చెన్నారావుపేట:**

చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ పార్టీ అధ్యక్షుడు వట్టి తిరుపతిరెడ్డి సీఎం సహాయనిధి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.గ్రామానికి చెందిన బొమ్మెర సాంబలక్ష్మి కి రూ.20,500, మహమ్మద్ అమీర్ రూ.30,500 మొత్తం రూ.51,000 వేలు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి కాంగ్రెస్ నాయకులతో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ గర్జన విజయవంతం

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**



బీసీ జెఏసి ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఎన్ఎస్పి గ్రౌండ్ లో నిర్వహించిన బీసీ గర్జన విజయవంతం అయిందని బీసీ జెఏసి కో-కన్వీనర్ తమ్మడబోయిన అర్జున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మారం శ్రీనివాస్, కోల సైదులు, రాపోలు పరమేశ్, గుడిపాటి కోటయ్య, తిరుమలగిరి అశోక్ మాట్లాడారు. వారంతా తమ హక్కుల సాధన కోసం బీసీ కులాలు, విద్యార్థి సంఘాలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగస్తులు తదితర సామాజిక వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేసి బహిరంగ సభను విజయవంతం చేసినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.అర్జున్ మాట్లాడుతూ, బీసీ హక్కుల సాధన కొరకు చేస్తున్న ఈ పోరాటం ఆరంభమే, అది ముగింపు కాదు. బీసీ లకు రాజ్యాధికారం సాధించే వరకు ఈ పోరాటం కొనసాగుతుంది. అని స్పష్టం చేశారు. ఈనెల 6 నుండి జరుగనున్న సమగ్ర కుల గణనలో తమ కులాన్ని నమోదు చేయించుకోవాలని సూచిస్తూ, ఈ గణనతో బీసీ ల భవిష్యత్‌లో పునాదులు మారే అవకాశం ఉందని తెలిపారు.డబ్ల్యు ఎస్ రిజర్వేషన్ కారణంగా బీసీ లు మెరిట్ సాధించడంలో నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసి కట్టుగా ఉండి పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దాశరాజు జయరాజు, ఆవుల మహేష్, కంచి సత్యనారాయణ, నల్లగంతుల నాగభూషణం, పున్న రాములు, చేగొండి మురళి యాదవ్, ఈశ్వర చారి, మహేశ్వరపు రవి, సూదిన బోయిన శ్రీనివాస్, తిరందాసు వేణు, సింగు రాంబాబు, నేతి సత్యనారాయణ, పోగుల సైదులు, గంగాధర్, గుంజ కొండల్, గాదగోని మహేష్, శివ ప్రసాద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భాజాపా సభ్యత్వ నమోదు కార్యక్రమం పొడిగింపు

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఈ నెల 15 వరకు పొడిగించడం జరిగినదని కార్యకర్తలు నాయకులు అందరూ, బూతుల వారిగా నిర్దేశించిన సభ్యత్వాలను పూర్తి చేయాలని వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు బోల్ల సుదర్శన్ పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు పైన రివ్యూ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలంలో పార్టీ సభ్యత్వాన్ని వేగం పెంచాలని, చేసినటువంటి సభ్యత్వాల లిస్టును బూత్ అధ్యక్షులు మండల శాఖ కార్యాలయంలో అప్పజెప్పాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, మండల కార్యదర్శి ఎదురుగట్ల వెంకటేశం,మందుల నాగరాజు,బీజేవైఎం మండల అధ్యక్షుడు మందడి రంజిత్ రెడ్డి, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కొంత శివరంజ రెడ్డి,రేగు శ్రీధర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూనే వెంకన్న ఆచూకి కోసం కుటుంబ సభ్యుల ఆవేదన

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**



మిర్యాలగూడ: ధర్మాపురం గ్రామానికి చెందిన నూనే వెంకన్న (40), తండ్రి రాములు, వృత్తి యాదవ, వారం రోజుల క్రితం హనుమాన్ పేటలోని తన అక్క ఇంటికి సందర్శనకు వచ్చాడు. అయితే, అక్టోబర్ 31, 2024న తన స్వగ్రామానికి తిరిగి వెళ్తున్నానని చెప్పి, ఆ తర్వాత కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. వెంకన్న భార్య కల్పన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఆచూకి కోసం గాలింపు చేపట్టారు. ఏమైనా సమాచారం తెలిసినవారు సత్వరమే సంబంధిత పోలీసు అధికారులను సంప్రదించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.కాంటాక్ట్ నంబర్లు:సీఐ మిర్యాలగూడ 2వ టౌన్: 8712670150 ఎస్ఐ రాంబాబు, మిర్యాలగూడ II టౌన్: 9966498185

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు...

### -వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

### -చెన్నారావుపేట పిఏసిఎస్ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి



**తరంగాలు /చెన్నారావుపేట:**

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం చెన్నారావుపేట మండల పరిధిలోని కోనాపురం,ఉప్పరపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వరి ధాన్యం ఏ గ్రేడ్ 2320రూపాయలు,కామన్ 2300రూపాయలు సన్న ధాన్యానికి 500రూపాయలు అదనపు బోనస్ కలిపి 2820రూ. రైతులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఈఓ చిట్టే రవి, సొసైటీ డైరెక్టర్ మంజుల నారాయణరెడ్డి, డైరెక్టర్ జున్నుతుల మహేందర్ రెడ్డి, బానోత్ పుల్ శంకర్,సెంటర్ ఇన్చార్జి మాసాడి రమేష్ఏవో గోపాల్ రెడ్డి,ఏఈవో శశికుమార్, కౌడగాని రాజీరు, చిలువేరు చిరంజీవి,చిలువేరు రంజిత్,మైదం పోషాలు,మాజీ ఎంపిటిసి విజేందర్,అందే వెంకట్ రాములు,ఊడుగుల సాంబయ్య,ఉడుగుల వెంకటేశం,మంతుర్తి అన్వేష్, గుండు బాలకృష్ణ,తాండ్ర స్వామి,భూక్యరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హెూంమంత్రిని మార్చేయండి.

### -వైసీపీ డిమాండ్

**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**



ఆంధ్ర ప్రదేశ్ : మహిళలపై పెరుగుతున్న అఘాయిత్యాలపై హెూం మంత్రిగా వంగలపూడి అనిత బాధ్యత తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెను దుమారం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో హెూంమంత్రిగా అనిత విఫలమయ్యారని వైసీపీ మహిళా నేతలు ఆరోపిస్తున్నారు. వెంటనే ఆమెను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మహిళలపై పెరుగుతున్న నేరాలకు నైతిక బాధ్యత వహించి అనిత రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## రేపేఅమెరికాలో అధ్యక్ష ఎన్నికలకు పోలింగ్




**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**

రేపే అమెరికాలో అధ్యక్ష ఎన్నికలకు పోలింగ్ అమెరికా అధ్యక్ష ఎన్నికలకు మరికొన్ని గంటలే మిగిలాయి. ప్రపంచమంతా ఉత్కంఠగా ఎదురుచూస్తున్న పోలింగ్ మంగళవారం జరగనుంది. అగ్రరాజ్యంలో దాదాపు 24.4కోట్ల మంది ఓటర్లు ఉండగా.. ఇప్పటికే ముందస్తు ఓటింగ్ ద్వారా 7.5 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక చివరి వరకు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు డొనాల్డ్ ట్రంప్, కమలా హ్యారిస్ ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు.

## ఎంపీ వద్దిరాజును సత్కరించిన

**ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్**





**తరంగాలు ప్రతినిధి /ఖమ్మం:**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ గౌరవ సలహాదారు ఆదాలత్ నరేందర్, గౌరవాధ్యక్షులు వెంపటి ఉపేందర్,అధ్యక్షులు నునావత్ కిషన్, కార్యదర్శి ఎస్కే జానీ, ఉపాధ్యక్షులు బూర్ల కృష్ణ,ఎస్కే రహీం, సంయుక్త కార్యదర్శి గిరి,కార్యవర్గ సభ్యులు ముదిశెట్టి రామ్మూర్తి,నామాల నరసింహారావు,గోవింద భద్రం,వెంపటి వెంకటేశ్వర్లు,వడ్లకొండ శ్రీనివాస్,దిలీప్ కుమార్, స్వామి, చిట్టిబాబు,పని శేఖర్ రెడ్డి,అంజయ్య, సైదులు, రాంబాబు, నవీన్ కుమార్,హనుమంతు, సీతారామారావు ,వెంకటేష్ తదితరులు ఎంపీ రవిచంద్రను సోమవారం సన్మానించారు.

## మాజీ సర్పంచులను 12 గంటలకు అక్రమ అరెస్టులు...

**-సర్పంచుల బిల్లుల కోసం శాంతియుతంగా నిరసన**

**-ప్రథమ పౌరుడు బాధ్యతగా అభివృద్ధి పనులు చేయడం కోసం అప్పులు తెచ్చి పనులు చేయడం జరిగింది.**

**-నడికుడ గ్రామానికి 50 లక్షల రూపాయలు నిధులు బంగారం తాకట్టు పెట్టి భూములను బ్యాంకులో కుదరపెట్టి అప్పులు చేయడం జరిగింది.**

**-కాంగ్రెస్ ప్రభుత్వం దాటవేత ధోనితో మమ్ములను ఇబ్బంది బాధపెడుతున్నారు..**




**తరంగాలు/ పరకాల, నడికూడ**
సోమవారం రోజు సర్పంచుల బిల్లుల కోసం శాంతియుతంగా నిరసన తెలియజేయడం కోసం హైదరాబాద్ జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి గుడి నుండి ర్యాలీగా సెక్రటేరియట్ వద్ద రిలే నిరాహార దీక్ష కొరకై పోతుండగా మమ్ములను ఇంటి వద్ద 12 గంటలకు ఒక ఉగ్రవాదుల దొంగల్లాగా మమ్ములను పరకాల పోలీస్ స్టేషన్ తీసుకపోవడం జరిగింది. ఒక గ్రామానికి సర్పంచ్ అంటే పార్టీలకతీతంగా ఓట్లు వేసుకొని గెలిపించుకోవడం జరుగుతుంది. ఒక గెలిచిన అభ్యర్థి ప్రథమ పౌరుడు బాధ్యతగా అభివృద్ధి పనులు చేయడం కోసం అప్పులు తెచ్చి పనులు చేయడం జరిగింది. ప్రజలకు అవసరాల కోసం గ్రామపంచాయతీ నూతన భవనం నిర్మాణం మన ఊరు మన బడి మన పిల్లల భవిష్యత్తు కోసం క్లాస్ రూమ్ లో డైనింగ్ హాల్ సిసి రోడ్స్ మరియు అంతర్గత లైటింగ్స్ వీటన్నిటిగా ను సుమారుగా నడికుడ గ్రామానికి 50 లక్షల రూపాయలు నిధులు బంగారం తాకట్టు పెట్టి భూములను బ్యాంకులో కుదరపెట్టి అప్పులు చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 11 నెలలు అయినా కూడా మా డబ్బుల కోసం శాంతియుతంగా నిరసన తెలియజేసుకుంటూ సంబంధిత అధికారులకు మెమోరండం ఇచ్చుకుంటూ నిరసన తెలియజేయడం జరిగింది. కనీసం మా పెండింగ్ బిల్లులు కనీసం కదుగు పెట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దాటవేత ధోనితో మమ్ములను ఇబ్బంది పెడుతున్న తరుణంలో మరోసారి ప్రభుత్వానికి నిరసన తెలియజేయడానికి సర్పంచులను అరెస్ట్ చేయడం జరిగింది. అరెస్టు అయిన వారిలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సాంబశివరెడ్డి, నడికూడ సర్పంచ్ ఊర రవీందర్ రావు, పులిగిల్ల సర్పంచ్ సదానందం, ముస్త్యాల పెల్లి సర్పంచ్ రవీందర్, మరియు పరకాల మండల సర్పంచులు పాల్గొన్నారు.

## ఉత్తమ న్యాయ నిర్ణేత జీవిత సాఫల్య జాతీయ సేవా పురస్కారం

**-డాక్టర్ గుంటి పిచ్చయ్య జీవితం కళారంగానికి అంకితం**

**తరంగాలు హుజూర్ నగర్ ప్రతినిధి**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ గాంధీ నగర్ లో శ్రీ హనుమంతరాయ గ్రంథాలయం అక్కినేని నాగేశ్వరరావు గారి ఆడిటోరియం నందు ఐ ఎస్ ఓ అంతర్జాతీయ గుర్తింపు పొందిన సంస్థ తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ మరియు నాట్య రవళి డాన్స్ మరియు మ్యూజిక్ అకాడమీ వారి ఆధ్వర్యంలో డాక్టర్ గుంటి పిచ్చయ్యను ఉత్తమ న్యాయ నిర్ణేత జీవిత సాఫల్య జాతీయ సేవ పురస్కారాన్ని ప్రధానం చేశారు నాట్య రవళి డాన్స్ మరియు మూజిక్ అకాడమీ ద్వారా గత దశాబ్ద కాలంలో వారు నిర్వహిస్తున్నటువంటి అనేక జానపద ,చారిత్రక, పౌరాణిక ,సాంఘిక సాంస్కృతిక కార్యక్రమాలకు నిష్పక్షపాతంగా న్యాయ నిర్ణేతగా వ్యవహరించినందుకు ఈ ఉత్తమ న్యాయ నిర్ణేత జీవిత సాఫల్య జాతీయ సేవా పురస్కారము 2024ను ప్రధానం చేశారు గజమాల, జ్ఞాపిక, మెడల్ శాలువాతో ఘనంగా సత్కరించారు డాక్టర్ గుంటి పిచ్చయ్య కళా రంగ సేవలను సామాజిక సేవలను పలువురు అతిథులు అభినందించారు ఈ కార్యక్రమంలో తెలుగు కళా రత్నాలు జాతి అధ్యక్షులు డాక్టర్ మాడుగుల రత్నకుమారి ప్రధాన కార్యదర్శి యు వి రత్నం అదనపు సూపరెంట్ ఆఫ్ పోలీస్ మురళీకృష్ణ ఎస్ ఆర్ ఎస్ ప్రసాద్ ప్రముఖ పౌరాణిక దర్శకులు ఏసుబాబు పలువురు కళాకారులు సామాజికవేత్తలు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ గుంటి పిచ్చయ్య ఈ జాతీయ పురస్కారం స్వీకరించిన సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన హెూప్ స్వచ్ఛంద సేవా సమితి మరియు సింధు ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి సామాజిక కార్యకర్త ధైద వెంకన్న అనిత నీరుడు విజయ్ మునగలేటి వీరబాబు పుట్టల మల్లేష్ శ్రీలక్ష్మి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



## కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గంలో

**-గుడివాడ పట్టణంలో కొత్త పుంతలు తొక్కుతూ రోడ్డెక్కిన బెల్టు షాపులు.**

**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**



వ్యాపార సముదాయాలతో నిత్యం రద్దీగా ఉండే బంటుమిల్లి రోడ్డులో పబ్లిక్ గా మద్యం విక్రయాలు. టేబుళ్ళపై మద్యం బాటిళ్లు ఉంచి, వైన్ షాప్ మాదిరిగా మద్యం విక్రయిస్తున్నా కన్నెత్తి చూడని ఎక్సైజ్ శాఖ.సీఎం చంద్రబాబు బెల్టు షాపులు ఏర్పాటు చేస్తే సహించేది లేదని ప్రకటనలు చేస్తుంటే. నడిరోడ్డుపై దుకాణం అద్దెకు తీసుకొని, డిజిటల్ పేమెంట్ స్కానర్ తో పెట్టి మరీ బెల్ట్ షాపు నిర్వహించడం గుడివాడలో విడ్డూరంగా ఉంది అని అక్కడ ఉన్న స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తరంగాలు /నర్సంపేట ఆర్సీ :**
నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ఈదునూరి బిక్షపతి లలిత దంపతుల కూతుర్లు శరణ్య,జస్మిక ల శారీ ఫంక్షన్ కి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై చిన్నారులు శరణ్య,జస్మిక లను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు భక్కీ అశోక్, పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఎజిపి బండి శివకుమార్,మండల నాయకులు కొల్లి వెంకట సుబ్బారెడ్డి,చల్ల శ్రీపాల్ రెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, పోలిశెట్టి భాను,తదితరులు పాల్గొన్నారు.

## చెరుకు యాకయ్య భౌతికదేహానికి నివాళులర్పించిన



**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు**
తరంగాలు / నర్సంపేట ఆర్సీ :నెక్కొండ పట్టణంలో రాజీవ్ నగర్ కాలనీకి చెందిన చెరుకు యాకయ్య అనారోగ్యంతో మృతిచెందగా భౌతిక దేహానికి కాంగ్రెస్ పార్టీపట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,వడ్డూరి కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ,ఏజీపీ బండి శివకుమార్ ఈదునూరి ప్రభాకర్, కొలకనూరి శంకర్ ఎండి పాషా జంజాల యాకుబ్,మోటం కిట్టు, వడ్డూరి సారయ్య, వల్లందాస్ నాగేష్,తదితరులు పాల్గొన్నారు.

## విప్లవోద్యమ వీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దాం

**-సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు**




**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**
భూమి,భుక్తి ,పేద ప్రజల విముక్తి కోసం పోరాడుతూ భారత విప్లవోద్యమంలో ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన విప్లవ వీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించి నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించుకోవాలని సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు పిలుపునిచ్చారు. సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నవంబర్ 1 నుండి 9 వరకు భారత విప్లవోద్యమ వీరుల స్మారక వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో డివిజన్ నాయకులు మనోహరచారి ఎర్రజెండాలను ఎగురవేసి అమరవీరులను స్మరిస్తూ ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అడ్డూరి రాజు మాట్లాడుతూ దేశంలో గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ఆర్థిక సంపదను,ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ,విదేశీ సామ్రాజ్యవాద పెట్టుబడిదారి కంపెనీలకు కట్టబెడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులు దేశంలో 78 సంవత్సరాల పార్లమెంటరీ పాలనలో పేదలకు ఉచిత విద్య,వైద్యం, భద్రతతో కూడిన ఉపాధి అవకాశాలు కల్పించడంలో పేదరికం, నిరుద్యోగం, కుల,మత ఆర్థిక అసమానతలు రూపుమాపడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. దేశంలో ప్రజల సంక్షేమాన్ని, ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించకుండా దేశాన్ని మతోన్మాద ఫాసిజం వైపు తీసుకెళ్తు, దేశ లౌకిక వ్యవస్థ విచ్ఛిన్నానికి పాల్పడుతున్నారని తీవ్రంగా ఆక్షేపించారు.రాష్ట్రంలో 420 హామీలను ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిస్తూ ప్రజల్ని మోసం చేస్తున్నాడని దుయ్యబట్టారు.పాలకవర్గ పార్టీలన్ని ఒకే తానుగుడ్డలన్న విషయాన్ని మర్చిపోకూడదని, ప్రభుత్వాలు మారిన ప్రజల వేతలు, తలరాతలు మాత్రం మారటం లేదని, ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చేది కమ్యూనిస్టు విప్లవకారులేనన్న విషయాన్ని ప్రజలు గుర్తించుకోవాలని కోరారు.ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చిన విప్లవకారులను స్ఫూర్తిగా తీసుకొని కులం, మతం,దోపిడీ,పీడన, అణచివేత లేని సమ సమాజ స్థాపన కోసం జరిగే నూతన ప్రజాస్వామిక విప్లవ పోరాటాల్లో ప్రజలంతా క్రియాశీలక భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ నర్సంపేట డివిజన్ నాయకులు దార లింగన్న,గడి కొప్పుల రవి ,వీరారెడ్డి,సాంబయ్య, మురళి,మనోహర చారి, జవహర్ లాల్,వెంకన్న,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇండ్లు

**-మొదటి విడతలో ఇచ్చేందుకు నిర్ణయం**
**-రెండో విడత నుంచి రేషన్ కార్డు ఉంటేనే అర్హులు**
**-పంచాయతీ కార్యదర్శులు స్థానికంగానే నివాసం ఉండాలి**
**-పనిలో నిర్లక్ష్యం వహించే వారిపై వేటు వేయండి**
**-తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** కూసుమంచి : రేషన్ కార్డు లేకపోయినా మొదటి విడతలో పేదోళ్లు, బహు పేదోళ్లు ఇలా కేటగిరిల వారీగా పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలంగాణ రెవెన్యూ ,గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.త్వరలోనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. రెండో విడత నుంచి రేషన్ కార్డు ఉంటేనే ఇందిరమ్మ ఇళ్లు పొందేందుకు అర్హులవుతారని స్పష్టం చేశారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు,ముఖ్య కార్యకర్తలతో మంత్రి పొంగులేటి సోమవారం సమావేశమైయ్యారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులపై సంబంధిత అధికారులు, నాయకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సమీక్ష అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఏ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండాలని అప్పుడే స్థానిక స్థితిగతులపై పట్టుకలిగి ఉంటారని పేర్కొన్నారు. గతంలోనూ ఈ విషయాన్ని చెప్పినట్లు గుర్తు చేశారు. వీలైనంత త్వరగా వారు పనిచేస్తున్న గ్రామంలోనే నివాసం ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. గ్రామ కార్యదర్శులపై ఎంపీడీవోల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పనుల్లో నిర్లక్ష్యం వహించే కార్యదర్శులపై నిర్ధాక్షణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా గ్రామపంచాయతీ పరిధిలో వికలాంగుల, వృద్ధాప్య, వితంతు మొదలగు పెన్షన్ కు అర్హులైన వారిని గుర్తించాలని, అనర్హులకు ఒకరికి కూడా పెన్షన్ ఇవ్వొద్దని అన్నారు. అర్హులకు ఎంతమందికి ఇవ్వడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని.... పొరపాటున ఒక అనర్హుడికి ఇచ్చినా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు.ఆ అనర్హుడిని ఉదాహరిస్తూ అర్హత లేని వారు ఇంకెందరో పెన్షన్ తమకూ ఇవ్వాలని ఇబ్బందులకు గురిచేస్తారన్నారు.కావున వాటి మీద దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.రాబోవు ఏడాదిలోపు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల సమస్య తీరుతుందని.. అత్యవసరమైనవి తన దృష్టికి తెస్తే తక్షణమే నిర్మాణం చేపట్టేలా చూస్తానని పేర్కొన్నారు.

# వరద బాధితులను ఆదుకోవాలని వినతిపత్రం



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.** జగ్గయ్యపేట పట్టణం, నియోజకవర్గం లోని వరద బాధితులను ఆదుకొని, ఆర్థిక సహాయం అందించాలని జిల్లా కలెక్టర్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం చేరేలా చేయాలని శాసనసభ్యుల కార్యాలయంలో శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కి, మండల తాసిల్దార్ కార్యాలయంలోనూ ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ నియోజకవర్గ కార్యదర్శి గడ్డం రాంబాబు యాదవ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వచ్చిన వరదల జగ్గయ్యపేట పట్టణంలోని కొన్ని కాలనీలు నీట మునిగి, ఫ్రిజ్లు, మోటార్లు, వాహనాలు, పలు ఎలక్ట్రానిక్ వస్తువులు పాడైపోయి, ప్రతి కుటుంబంలోనూ 50 వేల నుండి లక్ష రూపాయల వరకు నష్టం జరిగిందని, మున్నేరు మరియు చెరువుల వరద ప్రవాహ కారణంగా వత్సవాయి, జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు మండలాల్లోని అనేక వందల ఎకరాల పంట పొలాలలో ఇసుక మేట వేసి పంట పండించుకోవడానికి నిరుపయోగంగా అయ్యాయని, నియోజకవర్గంలోని కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా వరద నష్టం నియోజకవర్గ ప్రజలకు అందలేదని, జగ్గయ్యపేట పట్టణ మరియు నియోజకవర్గ వరద బాధితులకు వరద నష్టం కింద పరిహారం అందించాలని, వరద నష్టం నివేదికలు తయారు చేయడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులను సస్పెండ్ చేయాలని కోరుతున్నారని అన్నారు. ఈ వినతి పాత్రం పై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాను కూలంగా స్పందిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. సమస్యలు తీర్చాలని ఆర్టీసీ కాలనీవాసుల వినతి పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో నివాసముండే స్థానికులు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యకు కాలనీలోని సమస్యలు తీర్చాలని వినతిపత్రం అందజేశారు. ఈ



# చెల్లెమ్మ టీ స్టాల్ మంచిగా నడుస్తుందా ఆప్యాయంగా

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-మహిళలు వ్యాపార రంగంలో రాణించి మహిళా శక్తి బ్రాండ్ గా నిలవాలి**
**-అతివలకు ఇందిర మహిళా శక్తి పథకం అండగా నిలుస్తుంది**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** మహిళలు ఆసక్తి ఉన్న రంగంలో అర్థికంగా రాణించాలని,ఇందిరా మహిళా శక్తి పథకం అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ఉన్న ఇందిర మహిళా శక్తి స్త్రీ టీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. స్త్రీ టీ నిర్వాహకురాలను చెల్లెమ్మ టీ సెంటర్ మంచిగా నడుస్తుందా,వ్యాపారం అనుకూలంగా ఉందా అని అప్యాయంగా అడిగారు. కలెక్టరేట్ బస్ స్టాప్ లోనే టీ స్టాల్ ఉందిగదా గిరాకి వస్తుందా అని ఆరాతీసారు.చెల్లెమ్మ టీ పెట్టమ్మ అంటూ కలెక్టర్ చాయ్ ని సేవించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా, వ్యాపార అభివృద్ధికి సౌకర్యాలు కల్పించే అవసరం ఉందా అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిర మహిళా శక్తి పథకం కుటుంబానికి ఆర్థిక ప్రగతినిస్తుందని, మహిళలు స్వయం శక్తితో ఎదగడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు.చేయూత ఇచ్చే భాధ్యత మాది.. మీ తలరాతలు మార్చుకునే శక్తి మీదని కలెక్టర్ అన్నారు.ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం సమృద్ధికి దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. మహిళలకు లబ్ది చేకూరాలనేది ప్రభుత్వం లక్ష్యమని, ఇందుకోసం స్త్రీ నిధి ఏర్పాటు,బ్యాంకులతో అనుసంధానం సహా వివిధ మార్గాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నమని తెలిపారు.ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా అతివలకు ఆసక్తి ఉన్న రంగాల్లో వృత్తి, నైపుణ్య శిక్షణ ఇప్పించడంతో పాటు బ్రాండింగ్,మార్కెటింగ్‌లలో మెలకువలు నేర్పించేందుకు సౌకర్యాలను కల్పిస్తున్నామని, గ్రామీణ సంఘాలకు ప్రాంతీయ స్థాయి సమాఖ్యలకు లబ్ది చేకూరే విధంగా కార్యాచరణను వివరించారు. సుదీర్ఘకాలంగా మహిళాభ్యున్నతికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించి నిలదొక్కుకునే విధంగా చేయాలనేదే మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి అధికారులు తోడ్పాటు అందిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం చేస్తున్న ఈ కార్యక్రమాన్ని స్వయం సహాయక గ్రూపుల సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇప్పించడం ద్వారా ఇంట్లో ఉండి ఏదైనా వ్యాపారం చేసుకోని స్వయం ఉపాధిని పొందవచ్చు అన్నారు.ఒంటరిగా వ్యాపారాలు చేయలేని మహిళలు గ్రూపులుగా కూడా వ్యాపారాలు నిర్వహించుకోవచ్చు అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారని వారికి చిన్నగా చేయూత ఇస్తే, ఇక వారు వెనక్కి తిరిగి చూసుకోకుండా అనుకున్నది సాధిస్తారని చెప్పారు. మహిళాలు ఆర్థికంగా ఎదిగి,మిగతా వారికి ఆదర్శంగా నిలువాలని కలెక్టర్ ఆకాక్షించారు.

# ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



**తరంగాలు ప్రతినిధి /కొత్తగూడెం :** తన వివాహానికి రావలసిందిగా కోరుతూ యువ వ్యాపారవేత్త ఆకుల శివ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఆహ్వానించారు.కొత్తగూడెం పట్టణానికి చెందిన ఆకుల లక్ష్మణ్ (లేట్ ) -వనమాల ప్రథమ పుత్రుడు శివ పెళ్లి ఈనెల 10వతేదీ ఆదివారం ఉదయం 10: 30గంటలకు హైదరాబాద్ నివాసి ఈసంపల్లి సంపత్ (లేట్ )-స్వరూప ఏకైక కూతురు రమ్యతో సోమాజిగూడ జయ గార్డెన్స్ లో జరుగుతుంది.ఈ సందర్భంగా శివ మున్నూరుకాపు ప్రముఖులు మంగళారపు లక్ష్మణ్ తో పాటు సోమవారం ఎంపీ రవిచంద్రను కలిసి పెళ్లి పత్రికను అందజేశారు.


# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా :** రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణా రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని డీసీఎంఎస్ చైర్మన్,రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బూర్గంపాడు మండలంలోని లక్ష్మీపురం గ్రామంలోని అనుశ్రీ ఇండస్ట్రీస్ జిన్నింగ్ మిల్ లో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని పినపాక శాసన సభ్యులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అతిధిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ... ప్రభుత్వం వ్యవసాయ మార్కెటింగ్ ద్వారా పత్తి కొనుగోలు చేస్తున్నదనీ,2024-25 సం లో పత్తి క్వింటాలుకు 7521 రూ లు మద్దతు ధర ప్రకటించి, కొనుగోలు చేస్తున్నదన్నారు.పత్తి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు.ఈ సందర్భంగా పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల కాంగ్రెస్ నాయకులు బెల్లంకొండ రామారావు,బెల్లంకొండ వాసుదేవరావు, పాల్వంచ కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న, వై. వెంకటేశ్వర్లు, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, ఎస్.కె. చాంద్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

# 85 లక్షల భారతీయ వాట్సప్ ఖాతాలపై నిషేధం!!




**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.** వాట్సప్ పెద్దఎత్తున భారతీయ ఖాతాలపై నిషేధం విధించింది.ఐటీ రూల్స్ 2021 ఉల్లంఘన, వాట్సప్‌ను దుర్వినియోగం చేస్తున్న కారణంగా ఈ చర్యలకు దిగింది.ఒక్క సెప్టెంబర్‌లోనే ఏకంగా 85 లక్షల ఖాతాలను బ్యాన్ చేసినట్లు వెల్లడించింది.వీటిలో 16,58,000 ఖాతాలపై ఎలాంటి ఫిర్యాదులూ అందకపోయినప్పటికీ, ఐటీ నిబంధనలను అతిక్రమించినందున చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేసింది.

# కలెక్టర్ ను కలిసిన వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ సభ్యులు



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:** నూతనంగా నియమితులైన వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా )కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ను కలిశారు. సోమవారం హన్మకొండలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సత్య శారద ను ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్,అధ్యక్షులు మల్లెపాక కుమార్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి మల్లేశం,ఉపాధ్యక్షులు మునుకుంట్ల దేవేందర్,బుర్ర వెంకటరమణ,ట్రెజరరీ పిట్టల భాస్కర్,ముఖ్య సలహాదారు బీర్రు కరుణాకర్,కార్యవర్గ సభ్యులు గడ్డం రాజేందర్,కత్తి వేణు,సమ్మెట రాజు,తాళ్లపల్లి హరీష్,మల్యాల నరేందర్,సట్ల అనిల్,వాంకుడోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి కాంగ్రెస్ పథకాలు

ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



పెనుబల్లి మండలం బయ్యాన్న గూడెం గ్రామం లో తుమ్మల పల్లి, గ్రామాల్లో సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం (ఐకెపి) ను సత్తుపల్లి నిఎమ్మెల్యే ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆధ్వర్యంలో రైతులకు సంక్షేమ పథకాలు, రుణమాఫీ అమలు చేయాలని,సన్న రకం వరి క్వింటాకు 500 రూపాయలు బోనస్ ను రైతులకు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం... రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు సంక్షేమ పథకాలు... మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు త్వరలో చెపట్టటం జరుగుతుంది అని తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రివర్యులు బట్టి ,ఖమ్మం జిల్లా మంత్రి తుమ్మల, పొంగులేటి ఆధ్వర్యంలో రాష్ట్రం ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి అవుతుంది.ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకఎమ్మార్వో ఎమ్మార్వో, ఎంపీడీఓ, ఎస్సై, ఏవో, ఏఈఓ, వ్యవసాయ అధికారులు, ప్రభుత్వ అధికారులు,పెనుబల్లి మండలం, తుమ్మల పల్లి, బయ్యాన్న గూడెం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, రైతు సోదరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ను కలిసిన వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ సభ్యులు



తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:
ఇటీవల వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభించిన సందర్భంగా వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా ) కమిటీ సభ్యులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ను కలిశారు.సోమవారం హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే నాగరాజు ను ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్,అధ్యక్షులు మల్లెపాక కుమార్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి మల్లేశం,ఉపాధ్యక్షులు మునుకుంట్ల దేవేందర్,బుర్ర వెంకటరమణ,ట్రెజరరీ పిట్టల భాస్కర్,ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్,కార్యవర్గ సభ్యులు గడ్డం రాజేందర్,కత్తి వేణు,సమ్మెట రాజు,తాళ్లపల్లి హరీష్,మల్యాల నరేందర్,సట్ల అనిల్,వాంకుడోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.



తరంగాలు / నర్సంపేట ఆర్సీ :
నెక్కొండ మండల కేంద్రంలో భవాని కాటన్ జిన్నింగ్ మిల్లులో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులను దళారీ వ్యవస్థ నుండి కాపాడుకునేందుకే సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. సీసీఐ కానీ మరి ఎవరైనా రైతులకు నష్టం వాటిల్లె విధంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కున్సోత్ నైజాం రావుల మైపాల్ రెడ్డి,బొమ్మరబోయిన రమేష్,జమ్ముల సోమయ్య, దూదిమెట్ల కొమురయ్య, కొత్త పెల్లి రత్నం,దొడ్డ విజయ్, తాల్లురి నరసింహస్వామి, మార్కెట్ కార్యదర్శి కృష్ణ మీనన్,నాయకులు రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి రాచకొండ రఘు కేవీ సుబ్బారెడ్డి, సాయి కృష్ణ,సింగం ప్రశాంత్, భాను ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లిలో నకిలీ బయో మందుల కలకలం





-పంటలు నష్టపోయామని ఫర్టిలైజర్ షాపు ముందు రైతుల ఆందోళన

-సమస్య పరిష్కరిస్తానని ఆందోళన విరమింపజేసిన ఎస్ఐ ప్రశాంత్ బాబు...






తరంగాలు/నల్లబెల్లి:
నకిలీ బయో పురుగు మందులతో మిర్చి పంటలు నష్టపోయామని రైతులు ఆందోళనకు దిగిన సంఘటన సోమవారం నల్లబెల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ముద్దం యుగేందర్ రెండు ఎకరాల మిర్చి తోట సాగు చేశాడు.తోటకు పిచికారి చేసే పురుగుమందులను నల్లబెల్లి మండల కేంద్రంలోని కాజా మైనుద్దీన్ ఫర్టిలైజర్ షాప్ లో కొనుగోలు చేసి మిర్చి తోటకు పిచికారి చేశాడు.పిచికారి చేసిన వారం రోజుల లోపు రెండు ఎకరాల మిర్చి తోట మొత్తం వాడిపోయి ఎండు దశకు రావడంతో రైతు ఆందోళన చెందుతూ సదరు షాపు యజమాని హైమద్ ను సంప్రదించాడు.హైమద్ తోటను పరిశీలించి సంబంధిత కంపెనీ ప్రతినిధులను రప్పించి రైతుకు న్యాయం చేస్తానని బాధిత రైతుకు చెప్పి 15 రోజుల నుంచి రేపు మాకు అంటూ దాటవేస్తున్నాడు. దింతో సోమవారం షాపులో ఉన్న హైమద్ కాళ్లపై పడి న్యాయం చేయాలని రైతులు వేడుకున్నారు.అయినా కూడా షాపు యజమాని స్పందించకపోవడంతో దిక్కుతోచని పరిస్థితి లో ఆందోళనకు దిగినట్లు రైతులు తెలిపారు.విషయం తెలుసుకున్న ఎస్సై ప్రశాంత్ బాబు సంఘటన స్థలానికి చేరుకొని మీ సమస్యను సీఐ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని రైతులకు హామీ ఇచ్చి ఆందోళన విరమింపజేశారు.

# నూటికి నూరు శాతం ఎస్సీ వర్గీకరణ జరిగి తీరుతుంది

-ఎమ్మెల్యే కడియం శ్రీహరి

-ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎంపీ డా. కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి




తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
భీమారం కే ఎల్ ఎన్ కన్వెన్షన్ లో మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ చట్టపరంగా అమలయ్యేందుకు రేవంత్ సర్కార్ కట్టుబడి ఉందని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. రాజ్యాంగం పై అసమంజసమైన వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్లు అన్ని తీసేసి పిల్లల భవిష్యత్తు లేకుండా చేయాలని చూస్తే ఉద్యమిస్తామని అన్నారు. మాదిగ ఉపకులాల వర్గీకరణ అమలు చేస్తామని శాసనసభా వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఎస్సీ వర్గీకరణ పై చిత్తశుద్ధితో ఉందని ఎలాంటి అనుమానాలు, అపోహలు పెట్టుకోవద్దని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసిందని త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను అమలు చేస్తుందని పేర్కొన్నారు. వర్గీకరణ పై ఎప్పటికప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలియచేశారు. సుప్రీంకోర్టు సంచలన తీర్పుతో 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం గెలిచిందని, రానున్న భవిష్యత్తు రోజులు దృష్టిలో పెట్టుకుని మాదిగ సోదరులు సంయమనంతో ఉండాలన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుతో ఉద్యోగ విద్యారంగాల్లో సమన్యాయం జరుగుతుందని ఎంపీ స్పష్టం చేశారు. అందుకు మనమందరం కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ...
ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు.అందుకు మనమందరం ఐక్యంగా ఉండి సాధించుకోవాలని చెప్పారు. షెడ్యూల్ కులాల వర్గీకరణకు 30 సంవత్సరాలుగా కట్టుబడి ఉద్యమించానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గుర్తు చేశారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ లో పేర్కొన్న విధంగా తెలంగాణలో ఉన్న షెడ్యూల్ కులాలకు సంబంధించిన వివిధ కులాలకు సంబంధించిన రిప్రజెంటేషన్ సైంటిఫిక్ గా, అతేంటిక్ గా ఉండాలని ఆ డేటా ఆధారంగానే వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు సూచించడం జరిగిందని పేర్కొన్నారు. ఆ డేటా కోసం రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ వేసిందని త్వరలోనే కమిషన్ రిపోర్ట్ వస్తుందని చెప్పారు. కమిషన్ రిపోర్ట్ రాగానే ఎస్సీ వర్గీకరణ జరుగుతుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ పట్ల మందకృష్ణ మాదిగకి ఎంత చిత్తశుద్ధి ఉందో, కడియం శ్రీహరికి ఎంత చిత్త శుద్ధి ఉందో,సీఎం రేవంత్ రెడ్డి కూడా అంతే చిత్తశుద్ధితో ఉన్నారని వెల్లడించారు. గత బిఆర్ఎస్ నాయకులు ఎస్సీ వర్గీకరణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన నాటినుండి కేంద్ర ప్రభుత్వం నోరు మెదపటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రలకు ఎందుకు మార్గదర్శకాలు విడుదల చేయడం లేదని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో నూటికి నూరు శాతం ఎస్సీ వర్గీకరణ జరుగుతుందని అన్నారు.

## ఆలేరు శ రాజిపేటలలో సీసీఐ కేంద్రాలు ప్రారంభించిన ఐనాల చైతన్య రెడ్డి

తరంగాలు, ఆలేరు ఆర్సీ :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు ముఖ్య అతిథిగా పాల్గొని శారాజిపేట గ్రామంలో మరియు ఆలేరులో సీసీఐ కేంద్రాలను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, డైరెక్టర్లు మరియు అధికారులు మరియు రైతులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనటం జరిగింది.

